


epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

TELANGANA RISING
CURE - PURE - RARE


సంపుటి : 19 సంచిక : 135 | 07-08-2026 శుక్రవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 8 వెల : రూ.1.00



## విదేశీ విరాళాలపై
# ఆంక్షల కత్తి

దేశంలో విదేశీ నిధుల అక్రమ వినియోగాన్ని అరికట్టేందుకు, పారదర్శకతను పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం విదేశీ నిధుల నియంత్రణ చట్టం సవరణ-2026 బిల్లును తీసుకువచ్చింది. దీనిద్వారా ప్రస్తుతం అమలులో ఉన్న విదేశీ విరాళాల నియంత్రణ చట్టం మరింత కఠినతరం కానుంది. ఈ బిల్లును వచ్చే వారం పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టాలని కేంద్రం యోచిస్తోంది. ఈ నేపథ్యంలో ఎఫ్‌సీఆర్ఏ సవరణ బిల్లు-2026పై కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

వివరాలు 2లో..



## గోవా లైంగిక దాడి కేసు..తరుణ్
# తేజ్‌పాల్‌ను దోషిగా తేల్చిన బాంబే హైకోర్టు

2013 నాటి లైంగిక దాడి కేసులో తెహెల్కా మాజీ సంపాదకుడు తరుణ్ తేజ్‌పాల్‌ను బాంబే హైకోర్టులోని గోవా ధర్మాసనం దోషిగా నిర్ధారించింది. 2021లో మాపుసా కోర్టు ఇచ్చిన తీర్పును ఈ ధర్మాసనం రద్దు చేసింది. జస్టిస్ డాక్టర్ నీలా గోఖలే, జస్టిస్ అమిత్ జమ్సందేకర్‌లతో కూడిన ధర్మాసనం గురువారం ఈ తీర్పును వెలువరించింది. ఐపీసీలోని వివిధ సెక్షన్ల కింద తరుణ్ తేజ్‌పాల్‌ను దోషిగా నిర్ధారించింది. అతడికి విధించిన శిక్షను ధర్మాసనం ప్రకటించనుంది. మెహతా తన వాదనలు వినిపించారు.



## సింగరేణి చరిత్రలో మరో
# మైలురాయి

## గోదావరి ప్రాజెక్టులకు
# సమాధి

### ఏపి డైరెక్షన్‌లో నడుస్తున్న జీఆర్ఎంబీ
### తెలంగాణకు జై అనని రేవంత్ సిఎంగా ఉన్నారు
### జయశంకర్ ఆరాటం..కెసిఆర్ పోరటంతోనే తెలంగాణ సాకారం
### జయశంకర్ జయంతి సందర్భంగా నివాళి అర్పించిన హరీష్ రావు

కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి ఏ రోజూ కూడా జై తెలంగాణ అనలేదని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని వ్యక్తి ఈరోజు తెలంగాణ సీఎంగా ఉన్నారని విమర్శించారు. సిద్దిపేట ప్రాంతంతో ప్రొఫెసర్ జయశంకర్‌కు ఎంతో అనుబంధం ఉండేదని హరీశ్ రావు అన్నారు. ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం హరీశ్ మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ వచ్చిందంటే కేసీఆర్ పోరాటం, జయశంకర్ సారు ఆరాటం వల్లే అని చెప్పుకొచ్చారు

2

2 లో..



## నైనీ గనుల నుంచి థర్మల్ విద్యుత్ కేంద్రానికి బొగ్గురాక
### రజైపూర్ వద్ద రైలుకు స్వాగతం పలికిన అధికారులు
### బొగ్గు రాకపై డిప్యూటి సిఎం భట్టి ఆనందం

సింగరేణి చరిత్రలో మరో మైలురాయి చేరింది. ఒడిశాలోని సింగరేణి నైనీ గని నుంచి తొలి బొగ్గు రైల్వే వ్యాగన్ తెలంగాణకు చేరింది. మంచిర్యాల జిల్లా జైపూర్ సింగరేణి థర్మల్ విద్యుత్తు కేంద్రానికి బొగ్గు రైలు చేరుకుంది. సింగరేణి అధికారులు రైలుకు ఘన స్వాగతం పలికారు. 59 వ్యాగన్ల ద్వారా 4 వేల టన్నుల జీ-10 గ్రేడ్ బొగ్గు వచ్చింది. ఈసందర్భంగా సింగరేణి యాజమాన్యం, కార్మికులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి చరిత్రలో అద్భుత ఘట్టం ఆవిష్కృతమైందన్నారు.మంచిర్యాల జిల్లా జైపూర్‌లోని సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ కి ఒడిశాలోని నైనీ బ్లాక్ నుంచి బొగ్గు చేరుకుంది. ఈ పరిణామమపం పట్ల తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హర్షం వ్యక్తం చేశారు.

ఇది చారిత్రాత్మక ఘట్టమని అభివర్ణించారు. గురువారం ఈ థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌కు నైనీ బ్లాక్ నుంచి బొగ్గు లోడ్‌తో రైల్వే వ్యాగన్ వచ్చింది. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందించారు. రాష్ట్రంలో విద్యుత్ లోటు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.



2

# మెటా తీరుపై మండిపడ్డ కేజ్రీవాల్

ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెటాపై ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆప్ అధినేత అరవింద్ కేజీవ్రాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత్‌లో తన ఖాతాను ఎందుకు నియంత్రించారని ఆయన ప్రశ్నించారు.

## పదవుల భర్తీలో కాంగ్రెస్ తీరు
# సరిగా లేదు
### పెదవి విరిచిన ఎమ్మెల్సీ కోదండరామ్

హైదరాబాద్,



పదవుల భర్తీపై కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి సరిగా లేదని ఎమ్మెల్సీ కోదండరాం పెదవి విరిచారు. పదవుల భర్తీ ఆలస్యం చేయడం వల్ల కలిగే ప్రయోజనం లేదన్నారు. గురువారం హైదరాబాద్‌లో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొ. జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్సీ కోదండరాం మాట్లాడుతూ.. విద్యార్థులు, నిరుద్యోగుల అంశంలో బీఆర్ఎస్ హయాంలో కంటే ఈ ప్రభుత్వంలో స్పందన బాగుందని రేవంత్ రెడ్డి సర్కారును ప్రశంసించారు. ప్రభుత్వంలో తమ భాగస్వామ్యంపై సంప్రదింపులు చేస్తున్నామని వివరించారు. మాకు ఎమ్మెల్సీ, కార్పోరేషన్ చైర్మన్లు ఇస్తామన్నారని గుర్తు చేశారు. గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో పోటీ అంశంపై చర్చిస్తున్నామని చెప్పారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ అంశంపై ప్రభుత్వంతో చర్చిస్తున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ వైఖరితో ఈ ప్రభుత్వంపై ఆర్థిక భారం పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.

## కొత్త తెల్ల రేషన్ కార్డులకు
# ముహూర్తం ఖరారు

హైదరాబాద్,



తెలంగాణలో తెల్లరేషన్ కార్డుల పంపిణీకి ముహూర్తం ఖరారైంది. ఆగస్టు 15 నుంచి కొత్త తెల్ల రేషన్ కార్డుల పంపిణీ చేయనున్నట్లు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు.అర్హులైన 1.05 కోట్ల మంది పేదలకు కొత్త రేషన్‌కార్డులు ఇవ్వనున్నట్లు వివరించారు. ఆగస్టు 15న సంగారెడ్డిలో సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా రేషన్‌కార్డులు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని చెప్పారు. అదే రోజున మొత్తం 119 నియోజకవర్గాల్లో ఒకేసారి రేషన్‌కార్డులు పంపిణీ చేస్తామని వెల్లడించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందిస్తామని చెప్పారు.

## అరుణాచల్ ప్రదేశ్‌లో
# భూప్రకంపనలు

అరుణాచల్‌ప్రదేశ్‌లోని అప్పర్ సియాంగ్ జిల్లాలో గురువారం భూకంపం సంభవించింది. రిక్టర్ స్కెల్‌పై దాని తీవ్రత 5.1గా నమోదయింది. ఈ భూకంపం వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం కానీ జరగలేదని నేషనల్ సెంటర్ ఫర్ సీస్మాలజీ వెల్లడించింది.



2

# బోనాల వేళ ఈవ్ టీజర్స్ అరెస్ట్
### రగంగంలోకి దిగి పట్టుకున్న షీటీమ్స్

హైదరాబాద్,

బోనాల ఉత్సవాల సందర్భంగా మహిళల భద్రత కోసం షీటీమ్స్ ప్రత్యేక నిఘా చేపట్టాయి. ఉత్సవాల్లో భాగంగా దేవాలయాల వద్ద మహిళలను కొందరు వ్యక్తులు వేధింపులకు గురిచేశారు. మహిళల ఫిర్యాదు ఆధారంగా షీటీమ్స్ రంగంలోకి దిగారు. మహిళల పట్ల అసభ్య ప్రవర్తన, వేధింపులకు గురిచేసిన 678 మంది ఈవ్‌టీజర్లను గుర్తించారు. సీసీటీవీ ఫుటేజ్, వీడియో ఆధారాలతో నిందితులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేశారు. విచారణ అనంతరం ఆకతాయిలను కోర్టులో హాజరుపర్చగా.. న్యాయస్థానం పలువురికి శిక్షలు విధించింది. 25 మందికి జైలు శిక్షతోపాటు జరిమానాలను కోర్టు విధించింది. అలాగే 11 మందికి 3 రోజుల జైలు శిక్షతో పాటు రూ.1,050 జరిమానా విధించింది. మరో 26 మందికి రూ.1,050 చొప్పున జరిమానాతో పాటు సామాజిక సేవ చేయాలంటూ న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. మహిళల భద్రతకు భంగం కలిగించే చర్యలకు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు.



2

# ఉమెన్ సేఫ్టీ వింగ్ కస్టడీలో ఉదయ్ కృష్ణారెడ్డి

# సింగరేణి చరిత్రలో మరో మైలురాయి

## విదేశీ విరాళాలపై ఆంక్షల కత్తి

### కొత్త బిల్లుతో దేశంలో సేవాకార్యక్రమాలకు గండి

### కేంద్రం తీరుపై మండిపడ్డ ఎంపి శశిథరూర్

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

దేశంలో విదేశీ నిధుల అక్రమ వినియోగాన్ని అరికట్టేందుకు, పారదర్శకతను పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం విదేశీ నిధుల నియంత్రాణ చట్టం సవరణ-2026 బిల్లును తీసుకువచ్చింది. దీనిద్వారా ప్రస్తుతం అమలులో ఉన్న విదేశీ విరాళాల నియంత్రణ చట్టం మరింత కఠినతరం కానుంది. ఈ బిల్లును వచ్చే వారం పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టాలని కేంద్రం యోచిస్తోంది. ఈ నేపథ్యంలో ఎఫ్‌సీఆర్‌ఏ సవరణ బిల్లు-2026పై కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టనున్న ఈ కొత్త బిల్లు దేశంలోని పౌర సమాజంపై ప్రభుత్వ నియంత్రణను మరింత పెంచేలా ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ విధానాలు.. స్వచ్ఛంద సంస్థలు, మానవ హక్కుల సంఘాలను సమాజంలో అభివృద్ధి భాగస్వాములుగా కాకుండా, విదేశీ ప్రమేయాలుగా చూపేలా ఉన్నాయని శశిథరూర్ ఆరోపించారు. 'ఎఫ్‌సీఆర్‌ఏ రిజిస్ట్రేషన్ రద్దయినా, గడువు ముగిసినా లేదా సరెండర్ చేసినా.. ఆ సంస్థలకు చెందిన విదేశీ విరాళాలు, ఆస్తుల నిర్వహణను ప్రభుత్వం తన చేతుల్లోకి తీసుకునేందుకు ఈ కొత్త బిల్లు వీలు కల్పిస్తోంది. దీనికోసం ప్రత్యేకంగా ఒక 'అధికార యంత్రాంగం' ఏర్పాటుకు కేంద్రం పావులు కదుపుతోంది. ఈ నిబంధన ద్వారా పాలనా పరమైన నిర్ణయాలతోనే స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నడిచే ఆస్పత్రులు, విద్యాసంస్థలు, భవనాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకునే ప్రమాదం ఉంది' అని థరూర్ ఆరోపించారు. కేరళలో పలు ఛారిటబుల్ ట్రస్ట్‌లు, పాఠశాలలు, ఆస్పత్రులు గత శతాబ్ద కాలంగా కులమతాలకు అతీతంగా పేదలకు వైద్య, విద్యా సేవలు అందిస్తున్నాయని థరూర్ గుర్తుచేశారు. ఈ సంస్థలు స్థానిక విరాళాలతో పాటు విదేశీ నిధుల ద్వారా ఆధునిక వైద్య పరికరాలు సమకూర్చుకుంటూ పేదలకు అండగా నిలుస్తున్నాయని చెప్పారు. ఎఫ్‌సీఆర్‌ఏ నిబంధనల పేరుతో ఈ సంస్థలను వేధించడం, ఆస్తులను జప్తు చేయడం వల్ల చివరికి నష్టపోయేది సామాన్య ప్రజలేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే కఠినమైన నిబంధనల వల్ల విదేశీ నిధులు 87 శాతం మేర తగ్గిపోయి వేలాది సేవా సంస్థలు మూతపడ్డాయని, ఇప్పుడు తెస్తున్న ఈ కొత్త బిల్లు వాటిని శాశ్వతంగా దెబ్బతీసే ప్రమాదం ఉందని థరూర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కక్షసాధింపు చర్యల వల్ల కోట్లాది మంది పేదలకు అందుతున్న వైద్య, విద్య సేవలు నిలిచిపోతాయని హెచ్చరించారు.

## గోవా లైంగిక దాడి కేసు..తరుణ్ తేజ్‌పాల్‌ను దోషిగా తేల్చిన బాంబే హైకోర్టు

**ముంబై, అక్షరకలం ప్రతినిధి**

2013 నాటి లైంగిక దాడి కేసులో తెహెల్కా మాజీ సంపాదకుడు తరుణ్ తేజ్‌పాల్‌ను బాంబే హైకోర్టులోని గోవా ధర్మాసనం దోషిగా నిర్ధారించింది. 2021లో మాపుసా కోర్టు ఇచ్చిన తీర్పును ఈ ధర్మాసనం రద్దు చేసింది. జస్టిస్ డాక్టర్ నీలా గోఖలే, జస్టిస్ అమిత్ జమ్సందేకర్‌లతో కూడిన ధర్మాసనం గురువారం ఈ తీర్పును వెలువరించింది. ఐపీసీలోని వివిధ సెక్షన్ల కింద తరుణ్ తేజ్‌పాల్‌ను దోషిగా నిర్ధారించింది. అతడికి విధించిన శిక్షను ధర్మాసనం ప్రకటించనుంది. గోవా ప్రభుత్వం తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తన వాదనలు వినిపించారు. కుమార్తె వయస్సు ఉన్న యువతితో అతడు ఈ విధంగా వ్యవహరించారని తెలిపారు. బాధితురాలు పదే పదే తిరస్కరించినప్పటికీ తేజ్‌పాల్ తన ప్రయత్నాలను కొనసాగించాడని పేర్కొన్నారు. అదీకాక మ్యాగజైన్ సంపాదకుడిగా అతడు గౌరవమైన స్థానంలో ఉన్నారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. నిందితుడు తరుణ్ తేజ్‌పాల్‌కు గరిష్టంగా శిక్ష విధించాలని ఈ సందర్భంగా కోర్టుకు తుషార్ మెహతా విజ్ఞప్తి చేశారు. 2013లో గోవాలోని ఓ రిసార్ట్ వేదికగా తెహెల్కా పత్రిక థింక్ ఫెస్ట్ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా మ్యాగజైన్ సంపాదకుడు తరుణ్ తేజ్ పాల్ తనపై లైంగిక దాడి చేశాడని సహోద్యోగి ఆరోపించారు. మరికొద్దిసేపట్లో కోర్టు అతడికి శిక్ష విధించనుంది. ఈ నేపథ్యంలో తేజ్‌పాల్ స్పందించారు. తనపై దయ చూపాలని ధర్మాసనాన్ని అభ్యర్థించారు. తన వయస్సు 62 ఏళ్లని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. తాను బాధితుడిని నమ్ముతున్నానని అన్నారు. తనకు భార్య కూడా ఉందని పేర్కొన్నారు. అంతుకు మించి చెప్పడానికి ఏమీ లేదంటూ తేజ్‌పాల్ ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు.

## గోదావరి ప్రాజెక్టులకు సమాధి

### ఎపి డైరెక్షన్‌లో నడుస్తున్న జీఆర్‌ఎంబీ

### తెలంగాణకు జై అనని రేవంత్ సిఎంగా ఉన్నారు

### జయశంకర్ ఆరాటం..కెసిఆర్ పోరటంతోనే తెలంగాణ సాకారం

### జయశంకర్ జయంతి సందర్భంగా నివాళి అర్పించిన హరీష్ రావు

**సిద్దిపేట, అక్షరకలం ప్రతినిధి**

కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి ఏ రోజూ కూడా జై తెలంగాణ అనలేదని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని వ్యక్తి ఈరోజు తెలంగాణ సీఎంగా ఉన్నారని విమర్శించారు. సిద్దిపేట ప్రాంతంతో ప్రొఫెసర్ జయశంకర్‌కు ఎంతో అనుబంధం ఉండేదని హరీశ్ రావు అన్నారు. ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం హరీశ్ మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ వచ్చిందంటే కేసీఆర్ పోరాటం, జయశంకర్ సారు ఆరాటం వల్లే అని చెప్పుకొచ్చారు.గోదావరిలో 380 టిఎంసిల నీళ్లు కేసీఆర్ నాయకత్వంలో హక్కుగా సాధించామని గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమం ముఖ్యంగా నీళ్ల కోసమే వచ్చిందని గుర్తుచేసిన హరీశ్ రావు, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి మూడేళ్లయినా ప్రాజెక్టులకు సంబంధించి ఒక్క అనుమతి కూడా తీసుకురాలేకపోయిందని దుయ్యబట్టారు. గతంలో 18 సార్లు జీఆర్‌ఎంబీ సమావేశాలు జరిగినప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణ ప్రాజెక్టులను వ్యతిరేకించినా,ఆనాడు తెలంగాణ ప్రభుత్వం వాటిని తిప్పికొట్టి అన్ని అనుమతులు సాధించిందన్నారు. కానీ నేడు చరిత్రలో తొలిసారిగా గతంలో అనుమతులు వచ్చిన ప్రాజెక్టులను కూడా రద్దు చేసి, రివ్యూ చేయాలనే అంశాన్ని జీఆర్‌ఎంబీ అజెండాలో చేర్చడం శోచనీయమన్నారు. ఈ ప్రభుత్వానికి ప్రాజెక్టులు, నీళ్లపై కనీస సోయి లేదని, ఇప్పటికైనా కళ్లు తెరిచి జీఆర్‌ఎంబీ అజెండాను మార్పించాలని, ప్రభుత్వం వద్ద చిత్తశుద్ధి ఉంటే ఆ సమావేశాన్ని తక్షణమే బహిష్కరించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 3 సంవత్సరాల్లో ఒక్క ప్రాజెక్ట్‌కు కూడా అనుమతి తీసుకోలేదని మాజీ మంత్రి విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మిస్తున్న బనకచర్ల ప్రాజెక్ట్‌ను తెలంగాణ ప్రభుత్వం ఎందుకు అడ్డుకోలేకపోతోందని ప్రశ్నించారు. సమ్మక్క- సారక్క ప్రాజెక్ట్‌కు హైడ్రాలజీ క్లియరెన్స్ వచ్చాక ప్రభుత్వం ఎందుకు వదులు కుంటుందో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఃూఖాఖ స్టేజ్ 2కు సమ్మక్క సారక్క నీళ్లు అవసరమన్నారు. గోదావరి బనకచర్ల ప్రాజెక్టును నిర్మించే విషయంలో ఏపీ సర్కార్‌తో తెలంగాణ సర్కార్ లోపాయికారి ఒప్పందం చేసుకుందని హరీశ్ రావు ఆరోపించారు.జయశంకర్ సార్ తన జీవితాన్ని తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పూర్తిగా త్యాగం చేశారని, కేసీఆర్ పోరాటం, జయశంకర్ సార్ ఆరాటం వల్లే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని హరీశ్ రావు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో ఎప్పుడూ పాల్గొనని, కనీసం 'జై తెలంగాణ' అని అనని వ్యక్తి ఈరోజు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నారని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి విమర్శించారు. గోదావరి, బనకచర్ల ప్రాజెక్టుల నిర్మాణంలో తెలంగాణ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో లోపాయికారీ ఒప్పందం చేసుకుందని ఆరోపించారు. మొదట అజెండాలో లేదన్నారని, ఆ తర్వాత ఢిల్లీ మీటింగ్‌లో చేర్చారని, సమావేశానికి హాజరుకామని చెప్పి వెళ్లి సంతకాలు పెట్టారని విమర్శించారు. ప్రభుత్వం కోర్టులలో వేసిన పిటిషన్ల నిర్వహణ రాక అట్టర్ ఎ÷-లాప్ అయిందని, కనీసం రిట్ పిటిషన్ వేయడం కూడా ఈ ప్రభుత్వానికి రావడం లేదని ఎద్దేవా చేశారు.



## నైనీ గనుల నుంచి థర్మల్ విద్యుత్ కేంద్రానికి బొగ్గురాక

### రజైపూర్ వద్ద రైలుకు స్వాగతం పలికిన అధికారులు

### బొగ్గు రాకపై డిప్యూటీ సిఎం భట్టి ఆనందం

**మంచిర్యాల, అక్షరకలం ప్రతినిధి**



సింగరేణి చరిత్రలో మరో మైలురాయి చేరింది. ఒడిశాలోని సింగరేణి నైనీ గని నుంచి తొలి బొగ్గు రైల్వే వ్యాగన్ తెలంగాణకు చేరింది. మంచిర్యాల జిల్లా జైపూర్ సింగరేణి థర్మల్ విద్యుత్తు కేంద్రానికి బొగ్గు రైలు చేరుకుంది. సింగరేణి అధికారులు రైలుకు ఘన స్వాగతం పలికారు. 59 వ్యాగన్ల ద్వారా 4 వేల టన్నుల జీ-10 గ్రేడ్ బొగ్గు వచ్చింది. ఈసందర్భంగా సింగరేణి యాజమాన్యం, కార్మికులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి చరిత్రలో అద్భుత ఘట్టం ఆవిష్కృతమైందన్నారు.మంచిర్యాల జిల్లా జైపూర్‌లోని సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ కి ఒడిశాలోని నైనీ బ్లాక్ నుంచి బొగ్గు చేరుకుంది. ఈ పరిణామపం పట్ల తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హర్షం వ్యక్తం చేశారు. ఇది చారిత్రాత్మక ఘట్టమని అభివర్ణించారు. గురువారం ఈ థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌కు నైనీ బ్లాక్ నుంచి బొగ్గు లోడ్‌తో రైల్వే వ్యాగన్ వచ్చింది. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందించారు. రాష్ట్రంలో విద్యుత్ లోటు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌కు తమ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు. దేశ అవసరాలకూ సింగరేణి బొగ్గు కీలకమని గుర్తు చేశారు. కొత్త కోల్ బ్లాకుల కోసం ప్రయత్నాలు కొనసాగుతాయని తెలిపారు. సింగరేణిని కాపాడుకుంటామని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. నైనీ గనుల నుంచి బొగ్గు రాకతో సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌కు ఆ కొరత తీరిందని వివరించారు. సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ కి రైలు వ్యాగిన్ చేరుకోగానే.. ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. 9 బాక్స్ వ్యాగన్లలో మొత్తం 4,000 టన్నుల జీ-10 రకం బొగ్గు ఒడిశాలోని నైనీ గని నుంచి గురువారం ఉదయం జైపూర్‌కు చేరుకుంది. సింగరేణి కాలరీస్ నుంచి 136 ఏళ్ల చరిత్రలో తొలిసారిగా రాష్ట్రం వెలుపల ఉన్న గని నుంచి బొగ్గు ఉత్పత్తిని సాధించి సొంత థర్మల్ ప్లాంట్‌కు రవాణా చేయడం ఇదే తొలిసారి. ఈ ప్రాజెక్టు విజయవంతం కావడం వెనుక రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అలుపెరగని కృషి, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ ఉన్నాయని ప్రభుత్వం తెలిపింది. అనుమతుల సాధనలో ఎదురైన ఎన్నో అడ్డంకులను పటాపంచలు చేస్తూ ఈ విజయాన్ని సొంతం చేసుకున్నారని పేర్కొంది. అనుమతుల కోసం భట్టి విక్రమార్క స్వయంగా రెండుసార్లు ఒడిశా పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే. 2024 జులైలో ఒడిశా ముఖ్యమంత్రి, ఉన్నతాధికారులతో సానుకూల వాతావరణంలో చర్చలు జరిపి, ఆటంకాలన్నీ తొలగించారని సర్కార్ స్పష్టం చేసింది. అనంతరం 2025 ఏప్రిల్ 16న నైనీ గనిలో బొగ్గు ఉత్పత్తిని వర్చువల్ విధానంలో డిప్యూటీ సీఎం ప్రారంభించారు. ఆ శ్రమ ఫలితంగా నైనీ గని నుంచి బయలుదేరిన తొలి రైలు 1,131 కిలోమీటర్లు ప్రయాణించి తెలంగాణ గడ్డపైకి చేరుకుంది. 59 బాక్స్ వ్యాగన్ల ద్వారా ఏకంగా 4 వేల టన్నుల అత్యుత్తమ జీ-10 గ్రేడ్ నాణ్యమైన బొగ్గు సింగరేణి థర్మల్ కేంద్రానికి చేరింది. కేంద్ర బొగ్గు శాఖ 2015 ఆగస్టు 13న సింగరేణికి కేటాయించిన ఈ నైనీ గని, మొత్తం 340.78 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వల సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఈ గని జీవితకాలం 36 సంవత్సరాలు కాగా, ఏడాదికి కోటి టన్నుల (10 మిలియన్ టన్నులు) ఉత్పత్తి సామర్థ్యంతో నడవనుంది. నైనీ నుంచి నాణ్యమైన బొగ్గు రాకతో తెలంగాణ విద్యుత్ ఉత్పత్తిలో ఇకపై ఎలాంటి ఆటంకాలు ఉండవని, భవిష్యత్తు తరాలకు నిరంతర ఉచిత, నాణ్యమైన విద్యుత్ అందించాలన్న ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని స్పష్టమవుతోంది. సింగరేణి కీర్తి కిరీటంలో ఈ నైనీ బొగ్గు గని మరో వజ్రంగా నిలిచిపోనుంది.

## మెటా తీరుపై మండిపడ్డ కేజ్రీవాల్

### తన ఖాతాను నియంత్రిండంపై ఆక్షపణ

### ప్రధాని మోడీ ఒత్తిళ్లకు తలొగ్గద్దని సూచన

**న్యూఢిల్లీ,**

ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెటాపై ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత్‌లో తన ఖాతాను ఎందుకు నియంత్రించారని ఆయన ప్రశ్నించారు. తన అకౌంట్ నియంత్రణపై మెటా అధికారులను ప్రశ్నిస్తే సరిగా సమాధానం ఇవ్వడం లేదని, ఈమెయిల్ పంపినా కూడా స్పందించడం లేదన్నారు. ప్రధాని మోదీ ఒత్తిళ్లకు తలగొద్దని మెటా సంస్థకు కేజ్రీవాల్ సూచించారు. తన సోషల్ మీడియా ఖాతాను భారత్‌లో ఎందుకు నిలిపివేశారో సంస్థ నుంచి ఎలాంటి స్పష్టత రాలేదని కేజ్రీవాల్ మండిపడ్డారు. మెటా ఇండియా కార్యాలయంలో మౌఖికంగా విచారించినా ఎలాంటి సరైన సమాధానం రాలేదని, తాము పంపిన ఈమెయిల్స్‌కు సాధారణ రసీదులు మాత్రమే వస్తున్నాయని ఆరోపించారు. ఇది చాలా చెత్త సేవ అంటూ అసహనం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీకి ఒత్తిళ్లకు తలవంచకండి.. లేదంటే భవిష్యత్తులో దేశంలో ప్రధాని ఖాతా ఒక్కటే నడుపుకోవడానికి మిమ్మల్ని అనుమతిస్తారు' అంటూ ఆయన ఎద్దేవా చేశారు. మెటా సంస్థ తన సేవలను మరింత బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని కేజ్రీవాల్ అన్నారు. కాగా, దేశంలో మెటా సంస్థపై ప్రస్తుతం తీవ్రస్థాయిలో ప్రభుత్వ నిఘా, విచారణ కొనసాగుతున్న తరుణంలో కేజ్రీవాల్ చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.

## రోడ్డుప్రమాదంలో గ్యాంగ్‌స్టర్ అతీక్ కొడుకు దుర్మరణం

### వేగంగా కారు డివైదర్‌నుఢీకొనడంతో ప్రమాదం

**లక్నో, అక్షరకలం ప్రతినిధి**

ఉత్తర్‌ప్రదేశ్ గ్యాంగ్‌స్టర్ అతీక్ అహ్మద్ చిన్నకొడుకు అబన్ అహ్మద్ రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయాడు. జైల్లో ఉన్న తన సోదరుడిని కలిసేందుకు వెళ్తుండగా.. ఝాన్సీ ప్రాంతంలో హైవేపై అతడు ప్రయాణిస్తున్న కారు డివైడర్‌ను ఢీకొట్టింది. ప్రమాద సమయంలో వాహనంలో అబన్ తో పాటు మరో నలుగురు వ్యక్తులు ఉన్నారు. ప్రమాద తీవ్రతకు కారు ముందుభాగం నుజ్జునుజ్జ య్యింది. అబన్‌తో పాటు మరో వ్యక్తి కూడా మృతి చెందారు. అతి వేగమే ఘటనకు కారణమని పోలీసులు ప్రాథమికంగా వెల్లడించారు. గ్యాంగ్‌స్టర్, మాజీ ఎంపీ అతీక్ అహ్మద్‌పై దోపిడీ, కిడ్నాప్, హత్య కేసులు ఉన్నాయి. బీఎస్పీ ఎమ్మెల్యే రాజుపాల్ హత్య కేసులో కీలక సాక్షి అయిన ఉమేశ్ పాల్‌ను హత్య చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలోనే ఓ కేసులో జైల్లో ఉన్న అతీక్, అతడి సోదరుడిని 2023 ఏప్రిల్‌లో పోలీసులు వైద్య పరీక్షలకు తీసుకెళ్తుండగా.. ముగ్గురు దుండగులు వారిని కాల్చిచంపారు. కాగా.. పాల్ హత్య కేసులో నిందితుడిగా ఉన్న అతీక్ మూడో కుమారుడు అసద్ పోలీసుల ఎన్‌కౌంటర్‌లో మరణించాడు. ఇక, అతీక్ మరో ఇద్దరు కుమారులు మహమ్మద్ ఉమర్, మహమ్మద్ అలీ ఇతర కేసుల్లో జైల్లో ఉన్నారు. ఉమేశ్ పాల్ హత్య కుట్రలో సంబంధం ఉందని ఆరోపణలు ఎదుర్కొంటున్న అతీక్ భార్య పర్వీన్ పరారీలో ఉంది. ఇప్పుడు అబన్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఒకప్పుడు ఈ గ్యాంగ్‌స్టర్ కుటుంబం తూర్పు ఉత్తర్‌ప్రదేశ్‌లోని పలు ప్రాంతాలను నియంత్రించింది.

## అరుణాచల్ ప్రదేశ్‌లో భూప్రకంపనలు

### రిక్టర్ స్కెల్‌పై తీవ్రత 5.1గా నమోదు

**ఇటానగర్, అక్షరకలం ప్రతినిధి**

అరుణాచల్‌ప్రదేశ్‌లోని అప్పర్ సియాంగ్ జిల్లాలో గురువారం భూకంపం సంభవించింది. రిక్టర్ స్కెల్‌పై దాని తీవ్రత 5.1గా నమోదయింది. ఈ భూకంపం వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం కానీ జరగలేదని నేషనల్ సెంటర్ ఫర్ సీస్మాలజీ వెల్లడించింది. ఈ రోజు తెల్లవారుజాము 5.45 గంటలకు అప్పర సియాంగ్ జిల్లాలోని పాంగిన్‌కు 116 కిలో మీటర్ల దూరంలో.. 11 కిలోమీటర్ల లోతులో ఈ భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు వివరించింది. అయితే ఈ భూకంపానికి ముందు మూడు చిన్న ప్రకంపనలు చోటు చేసుకున్నాయని పేర్కొంది. అవి ఉదయం 3.40 గంటలకు 5 కిలోమీటర్ల లోతులో 2.8 తీవ్రతతో ఒకటి.. దీని తర్వాత 3.55 గంటలకు 3.2 తీవ్రతతో మరొకటి వచ్చిందని వివరించింది. అలాగే ఉదయం 4.34 గంటలకు 2.8 తీవ్రతో ఇంకొకటి వచ్చిందని తెలిపింది. పరిస్థితిని పర్యవేక్షిస్తున్నామని అధికారులు తెలిపారు. రోవైపు ఇదే రాష్ట్రంలోని షి యోమి జిల్లాలో బుధవారం భూకంపం సంభవించింది. ఇది 5.0 తీవ్రతతో వచ్చింది. ఈ జిల్లాకు ఈశాన్యంగా 60 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం నమోదైంది. ఇక్కడ కూడా ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించలేదు. దేశంలోని ఈశాన్య ప్రాంతం భూకంపం జోన్‌లో ఉన్న సంగతి తెలిసిందే. ఈ ప్రాంతంలో తరచూ అత్యధికంగా భూ ప్రకంపనలు జరుగుతున్నాయి.

## సచివాలయం ప్రాంగణంలో ఘనంగా బోనాల ఉత్సవాలు

### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

**హైదరాబాద్,**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో గురువారం సచివాలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సచివాలయ ఆవరణలోని శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయంలో నిర్వహించిన పూజల్లో ప్రధాన కార్యదర్శి పాల్గొని రాష్ట్ర ప్రజలు సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా సచివాలయ ఉద్యోగులు సంప్రదాయబద్ధంగా బోనాలను సమర్పించగా, పోతరాజుల విన్యాసాలు, డప్పుల వాయిద్యాలు, వివిధ వేషధారణలతో కళాకారుల ప్రదర్శనలు ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పెద్ద సంఖ్యలో ఉద్యోగులు, అధికారులు ఉత్సవాల్లో పాల్గొని భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ప్రధాన కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రంలో సుభిక్షం, శాంతి, అభివృద్ధి నెలకొనాలని ఆకాంక్షించారు.



## ఉమెన్ సేఫ్టీ వింగ్ కస్టడీలో ఉదయ్ కృష్ణారెడ్డి

### ట్రైనీ ఐపిఎస్‌ను ప్రశ్నిస్తున్న పోలీసులు

### నేటితో ముగియనున్న పోలీస్ కస్టడీ

**హైదరాబాద్,**

ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డిని ఉమెన్ సేఫ్టీ వింగ్ అధికారులు కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్నారు. శుక్రవారం సాయంత్రం ఐదున్నర గంటల వరకు కస్టడీ కొనసాగనుంది. అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఉమెన్ సేఫ్టీ డీసీపీ లావణ్య నాయక్ ఆధ్వర్యంలో విచారణ జరుగుతోంది. ఈ నేపథ్యంలో డీసీపీ .. అత్తాపూర్ పీఎస్‌కు చేరుకున్నారు. కృష్ణారెడ్డిని డీసీపీ పర్యవేక్షణలో సీఐ జ్యోత్స్న విచారిస్తున్నారు. కస్టడీలో కొత్త విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. విచారణలో కీలక ఆధారాలు సేకరించే దిశగా పోలీసులు దృష్టి సారించారు. ప్రధానంగా మిస్సైన మొబైల్ ఫోన్‌పై పోలీసులు ఫోకస్ పెట్టారు. ఉదయ్ కృష్ణారెడ్డి రెండో మొబైల్ పైన ఆరా తీస్తున్నారు. మిస్సైన రెండో మొబైల్ దొరికినట్లయితే మరికొన్ని కీలక అంశాలు బయటపడే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే ఉదయ్‌కు సంబంధించిన ల్యాప్‌టాప్, మొబైల్ ఫోన్‌ను పోలీసులు సీజ్ చేసి ఎఫ్ఎస్ఎల్‌కు పంపించారు.

హైదరాబాద్‌లోని జాతీయ పోలీస్ అకాడమీలో మహిళా ట్రైనీ ఐపీఎస్‌పై లైంగిక వేధింపుల కేసులో ఉదయ్ కృష్ణారెడ్డిని గత నెల 28న పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. వారం రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలంటూ ఉమెన్స్ సేఫ్టీ వింగ్ అధికారులు ఉప్పరపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. రెండు రోజుల పాటు కస్టడీకి న్యాయస్థానం అనుమతిచ్చింది. ఈ నేపథ్యంలోనే ఉదయ్ కృష్ణారెడ్డిని కస్టడీకి తీసుకుని విచారిస్తున్నారు. మహిళా ట్రైనీ ఐపీఎస్‌తో పరిచయం, లైంగిక వేధింపులు, తదితర అంశాలపై పోలీసుల విచారణ కొనసాగనుంది.

# జి జి హెచ్ మహేశ్వరం ఆస్పత్రి సిబ్బంది ఆధ్వర్యంలో ఆషాడ మాస అమ్మవారి బోనాల సమర్పణ :



హైదరాబాద్ కరస్పాండెంట్ : ( అక్షర కలం : ఆగస్టు 6,)

జిజిహెచ్ మహేశ్వరం ఆస్పత్రి సిబ్బంది ఆధ్వర్యంలో నిష్పత్రిలోని శ్రీ కనక దుర్గ అమ్మవారి ఆలయంలో ఆషాడ మాసం సందర్భంగా ఘనంగా బోనాలు జరిపించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జి జి హెచ్ మహేశ్వరం ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ బి. నాగేందర్ గారు అమ్మవారి బోనాల కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరిండెంట్ బి నాగేందర్ మాట్లాడుతూ, ఆసుపత్రిలోని రోగులకు త్వరగా ఆరోగ్యం కుదరని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి లో ఉన్న మహిళలు కూడా అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సి ఎస్ ఆర్ ఎమ్ ఓ డాక్టర్ దామోదర్, ఆర్ ఎం ఓ లు, వైద్యులు నర్సింగ్ సిబ్బంది శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో చిక్కిన జీపీఓ రూ: 5 వేలు లంచం తీసుకుంటూ దొరికిన అధికారి

జగిత్యాల/మెట్‌పల్లి ఆగస్టు 6 (అక్షర కలం)

మండలం ఆత్మకూరు గ్రామపంచాయతీ గ్రామ పరిపాలన అధికారి (జీపీఓ) రాజేష్ రూ.5 వేల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు గురువారం రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏసీబీ అధికారుల కథనం ప్రకారం.. ఆత్మకూరు గ్రామానికి చెందిన బాధితుడు మల్లేష్ పాస్‌బుక్‌లో తప్పుగా నమోదైన పేరును సరిచేసేందుకు జీపీఓ రాజేష్‌ను సంప్రదించాడు. పని చేయాలంటే రూ.5 వేల లంచం ఇవ్వాలని రాజేష్ డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. ఫిర్యాదు మేరకు ఏసీబీ అధికారులు పక్కా



ప్రణాళికతో వల పన్ని, నిర్ణీత ప్రదేశంలో మల్లేష్ నుంచి రూ.5 వేల లంచం స్వీకరిస్తుండగా రాజేష్‌ను పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం లంచం నగదును స్వాధీనం చేసుకున్న అధికారులు, కార్యాలయంలోని సంబంధిత ఫైళ్లు, రికార్డులు, ఇతర పత్రాలను పరిశీలించి సీజ్ చేశారు. నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఏసీబీ డీఎస్పీ మహేందర్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఎవరైనా అధికారులు లేదా ఉద్యోగులు లంచం డిమాండ్ చేసినా, స్వీకరించినా వెంటనే ఏసీబీ టోల్‌ఫ్రీ నంబర్ 1064కు ఫిర్యాదు చేయాలని అధికారులు ప్రజలకు సూచించారు.

# ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాలను భావితరాలకు చాటాలి.....

- ఘనంగా ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి వేడుకలు.....- డిఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్.....



మెదక్,ఆగస్టు 06(అక్షర కలం):

ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాలను భావితరాలకు చాటాలని డిఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్ అన్నారు.గురువారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో , జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, ఇతర జిల్లా అధికారులతో కలిసి జిల్లా రెవెన్యూ అధికారి అంబదాస్ రాజేశ్వర్ ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన గావించి, పూలమాలలు సమర్పించి, ఘనంగానివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి అంబదాస్ రాజేశ్వర్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త, మేధావి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. జయశంకర్ ఆశయాలు, భావజాలం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు.అదే విధంగా, కుల సంఘాల ప్రతినిధులు, సభ్యులు, అధికారులు అందరూ హాజరై, జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు సమర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ అధికారి ఉపేందర్ జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ సేవలు

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 06:

ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ సేవలను అందించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు తెలిపారు. గురువారం జిల్లాలోని దండేపల్లి మండలంలో ప్రతిపాదిత తహసీల్దార్ కార్యాలయ నిర్మాణానికి మండలంలోని వెంకటాపూర్, కర్ణపేటలో గుర్తించిన స్థలాలను మండల తహసీల్దార్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు మాట్లాడుతూ, ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ సేవలను అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో దండేపల్లి మండలంలోని వెంకటాపూర్ గ్రామంలోని సర్వే నంబర్ 110 లో ఒక ఎకరం ప్రభుత్వ భూమిని, కర్ణపేట కుగ్రామంలో సర్వే నంబర్ 191లో ఒక ఎకరం ప్రభుత్వ



భూమిని పరిశీలించడం జరిగిందని తెలిపారు. కార్యాలయాల నిర్మాణానికి అనువైన పరిస్థితులు, స్థల విస్తీర్ణం, అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలపై అధికారులతో సమీక్ష నిర్వహించి, అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం దండేపల్లి మండల తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన తెలంగాణ సిద్ధాంతకర్త, విద్యావేత్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలలో పాల్గొని, ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు,

# భూభారతి పెండింగ్ దరఖాస్తులపై దృష్టి సారించాలి.....

- పారదర్శక రెవెన్యూ పాలన లక్ష్యంగా అధికారులు పనిచేయాలి.....
- విద్యార్థినుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి....
- కేజీబీవీలు పరిశుభ్రతకు నిలయాలుగా మారాలి....
- పెద్ద శంకరంపేట మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్.....

మెదక్, ఆగస్టు 06(అక్షర కలం):

భూభారతి పెండింగ్ దరఖాస్తులపై దృష్టి సారించాలి పారదర్శక రెవెన్యూ పాలన లక్ష్యంగా అధికారులు పనిచేయాలి కేజీబీవీలు పరిశుభ్రతకు నిలయాలుగాతీర్చిదిద్దాలని కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కలెక్టర్ పెద్ద శంకరంపేట మండలంలో విస్తృతంగా పర్యటించి మొదటిగా తాసిల్దార్ కార్యాలయంలో భూభారతి పెండింగ్ దరఖాస్తులపై చర్చించిన అనంతరం, కస్తూరిబా గాంధీ విద్యాలయాన్ని కలెక్టర్ పరిశీలించారు. అంతకుముందు తాసిల్దార్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూ భారతి, రెవిన్యూ సదస్సు లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న



చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు, మీ సేవలో వచ్చిన దరఖాస్తులను దరఖాస్తులను పెండింగ్ లేకుండా చూడాలన్నారు.. భూ భారతి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. అనంతరం కేజీబీవీ సందర్శించి పాఠశాలలోని వంటశాల (కిచెన్), తాగునీటి సౌకర్యాలు, తరగతి గదులు, మరుగుదొడ్లు, పరిశుభ్రత తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థినులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి, ఆహార నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలపై అధికారులను ఆరా తీశారు.అనంతరం విద్యార్థినులతో ఆత్మీయంగా మాట్లాడిన కలెక్టర్, వారికి అందుతున్న విద్య, వసతి, ఆహారం, తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులకు నాణ్యమైన విద్యతో పాటు ఆరోగ్యకరమైన, పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. పాఠశాలలో పరిశుభ్రత, ఆహార నాణ్యత, విద్యార్థినుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.తరగతి గదులలో విద్యార్థినిల సామర్థ్యాలను పరీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారువిద్యార్థుల ఆరోగ్యం, పోషణకు ప్రాధాన్యతనిస్తూ, నిర్దేశించిన మెనూ ప్రకారం కచ్చితంగా పోషకాహారాన్ని సకాలంలో అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.తదుపరి బుజ్రాన్ పల్లి లో గ్రామపంచాయతీ ఆవరణలో మొక్కలు నాటి అనంతరం నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి వద్ద ఇంకుడు గుంతకు గ్రామ సర్పంచ్ ఎంపీడీవో తాసిల్దార్ గారితో కలిసి శంకుస్థాపన చేస్తున్న కలెక్టర్ పరిశీలించారు వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిచేసి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని పిలుపునిచ్చారు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం కావాలని లబ్ధిదారులు తమ సొంతింటి కల నెరవేర్చుకోవాలని చెప్పారు ఇంకుడు గుంతల నిర్మాణం వల్ల భూగర్భ జలాలను పెంపొందించవచ్చు అని వివరించారు. ఇంకుడు గుంతల నిర్మాణం వల్ల ఉపయోగాలను ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నారాయణ, ఎంపీడీవో క్రాంతి కుమార్, కస్తూరిబా గాంధీ విద్యాలయం ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో జయశంకర్ పాత్ర కీలకమైనది.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 06:

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ కీలకపాత్ర పోషించారని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జయశంకర్ జయంతిని పురస్కరించుకుని జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరాం, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాసరావు దేశ్ పాండే, జిల్లా అధికారులతో కలిసి హాజరై, జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆచార్య జయశంకర్ పోషించిన పాత్ర కీలకమైనదని, తెలంగాణ ప్రజలందరిని ఏకతాటిపైకి తీసుకువచ్చారని తెలిపారు. తెలంగాణ ప్రజల జీవితాలలో మార్పులు తీసుకువచ్చి అభివృద్ధి చెందేందుకు నిరంతరం కృషి చేశారని, మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో ప్రత్యేక పాత్ర పోషించారని తెలిపారు. భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శ తెలంగాణగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. మహనీయుల ఆశయ సాధనకు అందరూ కలిసికట్టుగా రావాలని తెలిపారు. అంతకుముందు సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ముందు వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవంలో భాగంగా ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు. తద్వారా పర్యావరణంలో కాలుష్యాన్ని నియంత్రించవచ్చని, భావితరాలకు స్వచ్ఛమైన, సహజమైన సమతుల్య వాతావరణాన్ని, ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు చేసిన ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉర్దూ మీడియం పాఠశాల విద్యార్థులకు షూ పంపిణీ :

## - పాల్గొన్న గ్రామ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు :

నారాయణపేట జిల్లా ప్రతినిధి, ఆగస్టు,06,( అక్షర కలం)




నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (ఉర్దూ మీడియం,)( మండల పరిషత్ ఉర్దూ మీడియం ) పాఠశాల ఎందు రాష్ట్ర ప్రభుత్వం ,ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసేందుకు చేపట్టిన కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులకు షూ, పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మరికల్ గ్రామ సర్పంచ్ గూబ చెన్నయ్య, మండల ఎంఈఓ మీర్జా కరీముల్లా, ఆధ్వర్యంలో ఈ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మరియు , ఎంఈఓ మీర్జా కరీముల్లా, ఎంపీపీ ఎస్ ప్రాదానోపద్యాయులు ,షబానా బేగం గ్రామ సర్పంచ్ కు శాలువాలతో సన్మానించారు. అనంతరం మధ్యాహ్న భోజనం ను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు హర్షవర్ధన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు హరీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,పెంట మీది రాఘవేందర్,కాటెకొండ ఆంజనేయులు,పి. రామ కృష్ణ, రామకృష్ణారెడ్డి, టైసన్ రఘు, జంగిడి రవి, వింజమూరు దామోదర్, శ్రీనువాసులు,పి ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, షబానా బేగం, హై స్కూల్ ఉపాధ్యాయులు, శ్రీనివాసులు, ఖాజా, ఫర్జానా బేగం, గఫార్, షిరీన్ బేగం, రహీమ్మున్నీసా బేగం, తదితరులు పాల్గొన్నారు.

# " అక్షర కలం" కథనానికి స్పందించిన అధికారులు.....



అక్షరకలం

epaper.aksharakalam.com | Date: 05 Aug, 2026 | Page: 7

వర్షాలతో కూలే దశలో పూరిగుడిసెలు.. పట్టించుకోని పంచాయతీ పాలకవర్గం -- చిన్న ఘనపూర్ ఎస్సీ కాలనీ వాసుల ఆవేదన

కొల్చారం, ఆగస్టు 04 ( అక్షర కలం):

epaper.aksharakalam.com | 05 Aug, 2026 | Page: 7 | Clip ID: C-115036
For more details, visit epaper.aksharakalam.com | Demo Only

## " అక్షర కలం" కథనానికి స్పందించిన అధికారులు.....

## - చిన్నఘనాపూర్‌లో వర్షపు నీటి సమస్యపై పరిశీలన.....

## - పూరి గుడిసెల్లోకి నీరు చేరకుండా చర్యలు తీసుకోవాలి ఎంపీడీవో ఉన్నిసా బేగం....

## - సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం సర్పంచ్ మధుసూదన్ రెడ్డి....



కొల్చారం, ఆగస్టు06( అక్షర కలం ):

చిన్నఘనాపూర్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో పూరి గుడిసెల్లోకి వర్షపు నీరు చేరుతున్న ఘటనపై వివిధ దినపత్రికల్లో వచ్చిన కథనాలకు స్పందించిన అధికారులు గురువారం గ్రామంలో పర్యటించి పరిస్థితిని పరిశీలించారు.కొల్చారం ఎంపీడీవో ఉన్నిసా బేగం, చిన్నఘనాపూర్ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఇందిరా ప్రియదర్శిని, సందీప్ కుమార్ కలిసి సమస్యాత్మక ప్రాంతాలను పరిశీలించి స్థానికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఉన్నిసా బేగం మాట్లాడుతూ, ఎట్టి పరిస్థితుల్లోనూ పూరి గుడిసెల్లోకి వర్షపు నీరు చేరకుండా తక్షణ చర్యలు చేపట్టాలని సర్పంచ్, పంచాయతీ కార్యదర్శికి సూచించారు. ఎక్కడ నీటి నిల్వలు ఏర్పడుతున్నాయో అక్కడ వెంటనే డ్రైనేజీ, నీటి పారుదల ఏర్పాట్లు చేసి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సర్పంచ్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, చిన్నఘనాపూర్ గ్రామంలో ప్రజలకు ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపడతామని, వర్షపు నీటి సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని ఎంపీడీవోకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



అక్షర కలం
తెలుగు దినపత్రిక

# ఎంపీ వద్దిరాజు ఆపదలో ఉన్న నిరుద్యోగి వేణుకు లక్ష రూపాయలు అందజేత

అక్షర కలం/ ఖమ్మం ఉమ్మడి బ్యూరో:

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర తన దాతృత్వాన్ని మరోసారి చాటిచెప్పారు.ఉద్యోగాల భర్తీకి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నోటిఫికేషన్లు జారీ చేయకపోవడంతో మానసిక ఆందోళనకు గురైన గడ్డం వేణుకుమార్ గౌడ్ ఈనెల ఒకటవ తేదీన ఆత్మహత్యకు యత్నించిన విషయం తెలిసిందే.ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం న్యూలక్ష్మీపురం వాస్తవ్యులు గడ్డం భద్రయ్య కుమారుడైన వేణుకుమార్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎంఎస్సీ పూర్తి చేసి ఉద్యోగం కోసం పోటీ పరీక్షలకు సంసిద్ధమవుతున్నారు.అయితే, నోటిఫికేషన్ల కోసం ఎదురుచూసి,అవి విడుదల కాకపోవడంతో తీవ్ర నిరాశా నిస్పృహలకు లోనై ఆత్మహత్యకు యత్నించి ఆస్పత్రి పాలయ్యారు.వేణు చిన్నగా కోలుకుని బుధవారం సాయంత్రం ఇంటికి చేరుకున్నారు.పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ఢిల్లీలో తీరిక లేకుండా ఉన్న రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రకు వేణు ఉదంతం గురించి తెలిసి తీవ్ర విచారం



ప్రకటించారు.అలాగే,వేణుకు తన వంతు సాయంగా ఎంపీ రవిచంద్ర జేడ్పీ మాజీ ఛైర్మన్, బీఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇంఛార్జి లింగాల కమల్ రాజ్ ద్వారా లక్ష రూపాయలు పంపించి దయార్ద్ర హృదయాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర పంపిన లక్ష రూపాయల నగదును వేణు,ఆయన తండ్రి భద్రయ్యలకు కమల్ రాజ్ గురువారం అందజేసి ప్రభుత్వం అవలంభిస్తున్న విద్యార్థి,యువజన వ్యతిరేక విధానాలను ఎండగట్టారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు, సర్పంచ్ సలీమా ఖాసీం,ఉప సర్పంచ్ రమాదేవి,మాజీ ఎంపీటీసీ నానబాల కిరణ్,మాధవి,కొత్తగూడెం మునిసిపల్ కార్పోరేటర్ గుణచరిత్,వేణు సోదరుడు వెంకటేష్, పాల్వంచ రాజేష్,నానబాల హరీష్, వీరాస్వామి,సెల్వరాజ్,కోటయ్య, సతీష్,ఉపేంద్రాచారి,నజీర్,నాన బాల హరినాథ్ బాబు,షేక్ నబీ, షేక్ సలాం దయాగుణాన్ని కొనియాడారు,

## సంపాదకీయం...

# ఉదయనిధి బరితెగింపు విమర్శలు !

**అధికారంలో ఉంటే పెసరం మాటలు..రెచ్చగొట్టే ప్రసంగాలు..సనాతన ధర్మంపై అవాకులు చెవాకులు పేలడం వంటివన్నీ చూశాం. డిఎంకె నేత ఉదయనిధి స్టాలిన్ నేపథ్యం ఇది. ఏదిపడితే అది మాట్లాడిన తీరుపై దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం అయ్యాయి. డిప్యూటి సిఎంగా అధికారం వెలగబెడుతూనే సనాతన ధర్మంపై నోరు పారేసుకున్నాడు. ఇలాంటి వారికి నటుడు ప్రకాశ్ రాజ్ లాంటి వారు చెంచాలుగా ఉన్నారు. తాజాగా ఉదయనిధి చేసిన వ్యాఖ్యలు తమిళనాట రచ్చరేపాయి. త్రిషా కృష్ణన్‌పై చేసిన వ్యాఖ్యలకు అరెస్టయి, కోర్టు తీర్పుతో బెయిల్‌పై బయటకు వచ్చాడు. అయినా తన పెడసరం మాటలాను తగ్గించుకుంటా నని అనడం లేదు. డిప్యూటి సిఎంగా పనిచేసిన వ్యక్తి కొంత సంయమనంగా ఉండాలి. అంత మాత్రాన నోటికి ఎంత వస్తే అంత మాట్లాడేస్తానంటే కుదరదు. తాత కరుణానిధి, తండ్రి స్టాలిన్ సంపాదించిన పొలిటికల్ క్రెడిబిలిటీని వివాదాస్పద వ్యాఖ్యలతో మంటకలిపేయడం లక్ష్యంగా ఉదయనిధి రాజకీయాలు సాగుతున్నాయి. తమిళనాడు రాజకీయ చరిత్రలో నాయకుల మధ్య విమర్శలు, ప్రతి విమర్శలు సర్వసాధారణం. అయితే రాజకీయ విమర్శల పేరుతో వ్యక్తిగత విషయాల జోలికి వెళ్లడం ఆందోళన కలిగించే విషయం.**

ప్రజా సమస్యలపై పోరాడాల్సిన ప్రతిపక్ష నేత ఉదయనిధి స్టాలిన్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఆయన ఇమేజ్‌ను దిగజార్చే అవకాశాలున్నాయి. శశికళ నుంచి నేటి త్రిష కామెంట్స్ వరకు ఆయన వ్యవహార శైలి రాజకీయాల్లో నైతికతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. నిరసనల్లో పొలిటికల్ పాయింట్లు మాట్లాడకుండా వ్యక్తిగత దాడులకు దిగడం సరైన పద్ధతి కాదన్నది అందరూ ముక్త కంఠంతో విమర్శించారు. ఈ తరహా వివాదాస్పద వ్యాఖ్యలు రాబోయే రోజుల్లో డీఎంకే పార్టీకి ఎలాంటి రాజకీయ మూల్యాన్ని చెల్లించేలా చేస్తాయో వేచి చూడాలి. అయితే రాజకీయాల్లో విమర్శలు సహజమే.. కానీ వ్యక్తిగత స్థాయికి దిగజారి మహిళలపై నోరు పారేసుకోవడం ఉదయ్ నిధి స్టాలిన్ వంటి నేతలకు మాత్రమే సాధ్యమని రుజువు చేసుకున్నారు. నటి త్రిషపై ఆయన చేసిన వ్యాఖ్యలతో తమిళనాడు ఒక్కసారిగా భగ్గుమంది.. అయితే ఇలాంటి మాటలు మాట్లాడటం ఆయనకు కొత్తేమీ కాదు. సనాతన ధర్మంపై ఆ మధ్య నోరు పారేసుకున్న ఉదయనిధి స్టాలిన్, గతంలోనూ నోటికి ఎంతొస్తే అంత మాట్లాడేవారు. తంజావూరులో కావేరి నీటి పంపకాల అంశంపై నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఉదయనిధి స్టాలిన్ మాట్లాడిన సందర్భంగా ప్రభుత్వ తీరును, ముఖ్యమంత్రి విజయ్‌ను తీవ్రంగా విమర్శించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడం మానేసి డీఎంకేపై రాజకీయ కక్షసాధింపులకు విజయ్ ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపించారు. ఉదయనిధి ప్రసంగిస్తున్న సమయంలో డీఎంకే కార్యకర్తలు నటి త్రిష పేరును నినాదాలుగా చేయడం ప్రారంభించారు. దానికి స్పందించిన ఉదయనిధి మన ప్రాంతానికి నీళు రాకపోయినా పర్లేదు అక్కడ నీళ్లు చేరాలనేది ఆయన ఆలోచన అని డబుల్ మీనింగ్ వచ్చేలా



మాట్లాడారు. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయ్యాయి. మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ సహా పలువురు రాజకీయ నాయకులు దీనిని తీవ్రంగా ఖండించారు. ఇలాంటి నీచమైన మాటలతో మహిళలను కించపరిచా రని విమర్శిస్తున్నారు. ఉదయనిధి స్టాలిన్ మహిళలను ప్రత్యర్థుల వ్యక్తిగత జీవితాలను లక్ష్యంగా చేసుకోవడం ఇదే మొదటిసారి కాదు. ఆయన ఎమ్మెల్యే కాకముందు నుంచి కూడా వరుస వివాదాస్పద వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచారు. 2021 అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో అప్పటి ముఖ్యమంత్రి పళనిస్వామిపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. శశికళ కాళ్లను పట్టుకోవడానికి పళనిస్వామి శవంలా పాకారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ ప్రసంగం వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అన్నాడిఎంకె నాయకులు అభ్యంతరం వ్యక్తంచేశారు. ఆయనపై డిఫమేషన్ కేసు కూడా నమోదు చేశారు. మహిళా నాయకులను, రాజకీయ ప్రత్యర్థులను దిగజార్చేలా మాట్లాడటం ఆయన శైలిగా మారిందనే విమర్శలు వచ్చాయి. విజయ్ నేతృత్వంలోని టీవీకే అధికారంలోకి వచ్చిన తర్వాత ఉదయనిధి తన వ్యాఖ్యల జోరు తగ్గించలేదు. దీనికితోడు అధికారం కోల్పోవడంతో తట్టుకోలేక పోతున్నాడు. మీడియా సమావేశంలో,తన ఎక్స్ ఖాతా పోస్ట్ ద్వారా ముఖ్యమంత్రి విజయ్‌ను సూటిగా లక్ష్యంగా చేసుకున్నారు. అసెంబ్లీ గౌరవానికి భంగం కలిగించేలా కుట్టి స్టోరీ చెప్పడం తగదని వ్యాఖ్యానించారు. చెంగల్పట్టు కోర్టులో భర్త కోసం వెతుకుతున్న భార్య కథ తమిళనాడు అంతటికీ తెలుసంటూ వ్యక్తిగత వ్యాఖ్యలు చేశారు. విజయ్, ఆయన భార్య సంగీత మధ్య ఉన్న వివాదాలను ఈ రకంగా ప్రస్తావించడంపై టీవీకే శ్రేణులు భగ్గుమన్నాయి. మరో సందర్భంలో మాట్లాడిన ఉదయ్ నిధి త్వరలోనే టీవీకే ఎమ్మెల్యేలు అసెంబ్లీ ప్రాంగణంలో ఐటమ్ పాటలకు డాన్సులు చేస్తారని ఎద్దేవా చేశారు. ఈ వ్యాఖ్యలు శాసనసభ గౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. డిఎంకె అధినేత స్టాలిన్ తన కుమారుడిని కంట్రోల్ చేసుకోవాల్సిందే. లేకుంటే ఈ విపరీతాలు ఎంతకైనా దారితీస్తాయి. విమర్శలకు అలవాటు పడ్డ ఉదయనిధి ఇకముందు వివాదాలు సృష్టించేలా మాట్లాడకుండా ఉండలేదు. అందువల్ల డిఎంకె అధినేత స్టాలిన్‌ను అదుపులో పెట్టుకోకుంటే మూల్యం చెల్లించడం ఖాయం.

# ప్రజా ఆకాంక్షలే పరమావధిగా పాలన : మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**– కూసుమంచి మండలంలో రూ.6.74 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**– అరక పట్టి దుక్కి దున్నిన పొంగులేటి" శీనన్న "**

అక్షర కలం/ ఖమ్మం ఉమ్మడి బ్యూరో:

కూసుమంచి : ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేయడమే ప్రజా ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తో కలిసి కూసుమంచి మండలంలో ఆయన విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల పురోగతే లక్ష్యంగా రూ.6.74 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేసి శంకుస్థాపనలు చేశారు.రాజుపేట బజార్ గ్రామం వద్ద ఈశ్వరమాదారం నుంచి భద్రుతండా వరకు రూ.1.76 కోట్లతో, తాళ్లగడ్డ తండా వరకు రూ.50 లక్షలతో బీటీ రోడ్ల నిర్మాణానికి మంత్రి శ్రీకారం చుట్టారు. అనంతరం చౌటుపల్లి గ్రామంలో రూ.3.20 కోట్లతో నిర్మించనున్న హైలెవెల్ వంతెనకు, లింగారం తండాలో రూ.1.28 కోట్లతో చేపట్టనున్న ఆర్అండ్‌బీ బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.



గతంలో తాను ఎంపీగా ఉన్న సమయంలో చౌటుపల్లి గ్రామాన్ని దత్తత తీసుకుని అనేక అభివృద్ధి పనులు చేశానని, ఇప్పుడు మంత్రిగా గ్రామంలోని మిగిలిన అన్ని పనులనూ పూర్తి చేసే బాధ్యత తనదేనని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక లింగారం తండాలోనే రూ.5.45 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టామని, తండాలో వీధిదీపాల ఏర్పాటును తక్షణమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేనివిధంగా తెలంగాణలోని ప్రతీ రేషన్ కార్డుదారునికి ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని మంత్రి తెలిపారు. గృహ నిర్మాణ రంగానికి ప్రాధాన్యమిస్తూ తొలి విడతలో 4.5 లక్షలు, మలి విడతలో 2.5 లక్షలు, హైదరాబాద్‌కు మరో లక్ష కలిపి మొత్తం 8 లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామని వెల్లడించారు. కొద్ది రోజుల్లోనే రెండో విడత ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా ప్రారంభిస్తామన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా రైతు భరోసా నిధులను ఇప్పటికే జమ చేశామని, వరి కొనుగోళ్లలో సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తున్నామని పేర్కొన్నారు.పాలేరు నియోజకవర్గ పరిధిలో భూ రీ–సర్వే ప్రక్రియ వేగంగా జరుగుతోందని, త్వరలోనే నకిలీ పాస్‌పుస్తకాలను రద్దు చేసి, అర్హులైన ప్రతీ నిజమైన రైతుకూ న్యాయబద్ధమైన పట్టాదారు పాస్‌పుస్తకాలు అందజేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం ముందడుగు వేస్తుందని పేర్కొన్నారు.

**– రైతులతో మమేకమైన మంత్రి**

అభివృద్ధి పనుల పరిశీలన అనంతరం లింగారం తండాలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్వయంగా పొలంలోకి దిగి ఎద్దుల అరక పట్టి దుక్కి దున్నారు. స్థానిక రైతులతో కలిసి ముచ్చటించి, వ్యవసాయ పరిస్థితులు, పంటల పురోగతిపై ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి, పంచాయతీరాజ్ ఎస్ఈ వెంకట్‌రెడ్డి, డీవైఎస్‌వో సునీల్‌రెడ్డి, ఆర్అండ్‌బీ అధికారులు, ఆర్డీవో శ్రీనివాస్, తహసీల్దార్ సైదులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# తెలంగాణ రాష్ట్ర సాధనకు కృషి చేసిన ప్రొఫెసర్ జయశంకర్.

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి**

**ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు.**

గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర సాధనకు కృషి చేసి, తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.గురువారం సమీకృత జిల్లా



కార్యాలయాల సముదాయ ఆవరణలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిలు మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనే శ్వాసగా, ఆశయంగా భావించి తన జీవితాంతం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన గొప్ప యోధుడు ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. జయశంకర్ ఉద్యమ నాయకుడిగానే కాక తెలంగాణ ఆత్మగౌరవాన్ని పరిరక్షిస్తూ రాష్ట్ర భవిష్యత్ దిశను సైద్ధాంతికంగా నిర్దేశించిన మహా మేధావి అని ప్రశంసించారు. ప్రొఫెసర్ జయశంకర్ రచనలు, ఉపన్యాసాలు, పరిశోధనలు తెలంగాణ ఉద్యమానికి మేధస్సుతో పాటు మార్గదర్శకత్వాన్ని కూడా అందించాయన్నారు. తెలంగాణ రాష్ట్ర నిర్మాణం వెనుక ఉన్న జయశంకర్ విద్యారంగంలో చేసిన కృషి, సమానత్వం, ప్రాంతీయ న్యాయం వంటి అంశాలపై ఆయన చేసిన అధ్యయనాలు ఈ తరం విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తాయన్నారు. కొత్తపల్లి జయశంకర్ జీవితాంతం తెలంగాణ హక్కుల కోసం పోరాడిన మహానేతలలో ప్రముఖులుగా నిలిచిపోతారని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రాజ్ కుమార్, కలెక్టరేట్ ఏవో మంజుల, పలువురు జిల్లా అధికారులు, నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పుస్తకాల పంపిణీ: ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి

ప్రభుత్వ జూనియర్ కళాశాల (కో–ఎడ్యుకేషన్) గద్వాలలో ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గద్వాల శాసనసభ్యులు శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్



చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందించిన పాఠ్యపుస్తకాలు మరియు నోట్ బుక్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ... "ప్రభుత్వ కళాశాలల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, షూస్, యునిఫామ్స్ అందిస్తోంది. ఈ అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని చదువులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి" అని పిలుపునిచ్చారు.

ప్రతిభావంతులకు సన్మానం -- దివంగత విద్యార్థికి నివాళి:

2025–26 విద్యా సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఇటీవల అకాల మరణం చెందిన కళాశాల విద్యార్థి 'తరుణ్' జ్ఞాపకార్థం సభలో ఒక నిమిషం పాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... తరుణ్ జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం కళాశాలలో అత్యధిక మార్కులు సాధించిన ప్రతిభావంతులైన విద్యార్థులకు తన తరఫున ?25,000 నగదు బహుమతిగా అందిస్తానని సభాముఖంగా ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వీరన్న సార్ సభకు అధ్యక్షత వహించగా ఇంటర్మీడియట్ విద్యాధికారి శ్రీ యం. హృదయ రాజు సార్ ప్రభుత్వ బాలికల కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కృష్ణ సార్ మున్సిపల్ చైర్‌పర్సన్ తుమ్మల జయలక్ష్మి నరసింహులు, వార్డ్ కౌన్సిలర్లు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# జాతీయస్థాయిలో అండర్ 7, చెస్ టోర్నమెంట్లో ప్రతిభ కనబరిచిన షేక్ షాజ్వాను అభినందించిన స్పోర్ట్స్ అథారిటీ ఎండి డాక్టర్ సోనీ బాలాదేవి :


హైదరాబాద్ కరస్పాండెంట్: ( అక్షర కలం : ఆగస్టు 6,)

ఇటీవలే నాగపూర్ లో జరిగిన జాతీయస్థాయి చెస్ టోర్నమెంట్ లో తెలంగాణ రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించి ప్రతిభను కనబరిచిన షేక్ షాజ్వాను తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సోనీ బాలాదేవి గారు అభినందించారు. సికింద్రాబాద్ సెయింట్ ఆన్స్ హై స్కూల్ లో ఒకటో తరగతి చదువుతున్న ఈ చిన్నారి షేక్ షాజ్వా దాదాపు 80 చెస్ టోర్నమెంట్లో పాల్గొంది. అలా నేడు జాతీయస్థాయి చెస్ టోర్నమెంట్ లో పాల్గొంటూ అనూన్యమైన ప్రతిభను కనబరుస్తుంది. ఇటీవల నాగపూర్ లో నిర్వహించిన జాతీయస్థాయి చెస్ టోర్నమెంట్లో తెలంగాణ రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహించిన షేక్ షాజ్వా అండర్ 7 క్యాటగిరిలో రాష్ట్రానికి 19వ స్థానం అందించిన తెలంగాణ ఏకైక చెస్ క్రీడాకారిణి. ఆ విజయాన్ని అందుకున్న తర్వాత గురువారం నాడు ఎల్బీ స్టేడియంలోని స్పోర్ట్స్ అథారిటీ ఛాంబర్ లో షేక్ షాజ్వా తన తల్లిగారు షేక్ గౌసియా తో కలిసి ఎండి డాక్టర్ సోనీ బాలాదేవి గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చెస్ క్రీడలో ప్రతిభ కనబరుస్తున్న చిన్నారి షేక్ షాజ్వా ను డాక్టర్ సోనీ బాలాదేవి గారు ప్రత్యేకంగా అభినందించారు. చెస్ క్రీడలో రాష్ట్రం తరపున పాల్గొంటూ ఉన్నత విజయాలు అందుకోవాలని ఆశీర్వదించారు.



# అక్షరకలం
తెలుగు దినపత్రిక

## ఆట



# రహానేపై సునీల్ గవాస్కర్ ప్రశంసల జల్లు

టీమిండియా మాజీ క్రికెటర్ అజింక్యా రహానేపై దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ ప్రశంసల జల్లు కురిపించాడు. భారత క్రికెట్‌లో అజింక్యా రహానే అజాత శత్రువని కొనియాడాడు. రహానే సగర్వంగా ఆట నుంచి నిష్క్రమించాడని కొనియాడాడు. అయినా రహానేకు భారత క్రికెట్‌లో అన్యాయమే జరిగిందని, రావాల్సిన గుర్తింపు రాలేదని పేర్కొన్నాడు. ఇటీవల అజింక్యా రహానే అన్ని ఫార్మాట్ల క్రికెట్‌కు వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే. తన నిర్ణయాన్ని వెల్లడిస్తూ రహానే భావోద్వేగానికి గురయ్యాడు. రహానే రిటైర్మెంట్‌పై తాజాగా స్పందించిన గవాస్కర్.. రాహుల్ ద్రవిడ్ తరహాలోనే అతని సారథ్యానికి తగిన గుర్తింపు రాలేదని అభిప్రాయపడ్డాడు. 'కెప్టెన్‌గా అజింక్యా రహానేకు అద్భుతమైన రికార్డ్ ఉంది. అతను 6 టెస్ట్‌లకు కెప్టెన్సీ చేస్తే.. నాలుగు విజయాలు సాధించాడు. ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోలేదు. రాహుల్ ద్రవిడ్ సారథ్యంలోనూ భారత్ అద్భుతమైన విజయాలు సాధించింది. కానీ అతనికి దక్కాల్సిన గుర్తింపు రాలేదు. అలాగే రహానే నాయకత్వానికి కూడా గుర్తింపు లభించలేదు. అయితే భారత క్రికెట్‌లో ఇది సర్వసాధారణం. జట్టు గెలిచినప్పుడు వ్యక్తిగత ప్రదర్శనలను కొనియాడటం.. ఓడినప్పుడు మాత్రం కెప్టెన్, కోచ్‌లను నిందించడం సాధారణమే.2021 ఆస్ట్రేలియా పర్యటనలో తొలి టెస్ట్‌లో టీమిండియా 36 పరుగులకే ఆలౌటై ఘోర పరాజయం మూటగట్టుకుంది.





# కోహ్లీ లాంటి ప్లేయర్ మళ్లీ దొరకడు

భారత క్రికెట్ దిగ్గజం క్రికెటర్‌పై మాజీ హెడ్ కోచ్ రవిశాస్త్రి ప్రశంసల వర్షం కురిపించారు. అలాంటి ఆటగాడు భారత క్రికెట్‌కు మళ్లీ దొరకడం చాలా కష్టమని, అతను జట్టుకు చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. అతను భారత జట్టుకు ఇన్ని సంవత్సరాలు ఆడటం దేశ క్రికెట్‌కు దక్కిన అదృష్టమని ఆయన పేర్కొన్నారు. ఇంతకీ ఆ ప్లేయర్ ఎవరు అని అనుకుంటున్నారా? ఇంకెవరు కింగ్ విరాట్ కోహ్లీ.రవిశాస్త్రి మాట్లాడుతూ.. "ఇన్ని సంవత్సరాలుగా విరాట్ కోహ్లీ భారత క్రికెట్‌కు లభించడం అదృష్టమని, అతని లేకపోవడం అతని గొప్పతనాన్ని మరింతగా చాటిచెబుతుందని తాను నమ్ముతున్నానని, అతనిలాంటి ఆటగాడు భారత క్రికెట్‌కు మరెన్నడూ దొరకడని రవిశాస్త్రి అన్నారు." అని అన్నారు. అలాగే ఒక వ్యక్తి విలువ అతను ఉన్నప్పుడు కంటే, అతను లేకపోయిన తర్వాతే ఎక్కువగా అర్థమవుతుందని వ్యాఖ్యానించారు.





# రుమేష్ తారంగ పతిరగె సంచలనం

### రికార్డు త్రోతో పసిరి పట్టిన అథ్లెట్ రుమేష్

స్కాట్లాండ్‌లోని గ్లాస్గో వేదికగా జరిగిన కామన్వెల్త్ గేమ్స్ 2026 పురుషుల జావెలెన్ త్రో ఫైనల్లో శ్రీలంకకు చెందిన 23 ఏళ్ల యంగ్ అథ్లెట్ రుమేష్ తారంగ పతిరగె సంచలనం సృష్టించాడు. ఏకంగా 89.75 మీటర్ల దూరం జావెలిన్ విసిరి, ఒలింపిక్ ఛాంపియన్లు నీరజ్ చోప్రా, అర్షద్ నదీమ్‌లను ఓడించి పసిడి పతకాన్ని కైవసం చేసుకున్నాడు. చిన్నతనంలో క్రికెట్ ఫాస్ట్ బౌలర్‌గా రాణించిన రుమేష్, తండ్రి ప్రోత్సాహంతో జావెలెన్ త్రో వైపు మళ్లి ఈ స్థాయికి ఎదిగాడు. జావెలెన్ త్రోలో నీరజ్ చోప్రాకు ప్రధాన పోటీదారుగా మారాడు.కామన్వెల్త్ గేమ్స్ 2026 పురుషుల జావెలెన్ త్రో అనగానే అందరి దృష్టి ఒలింపిక్ గోల్డ్ మెడలిస్ట్‌లు భారత స్టార్ నీరజ్ చోప్రా, పాకిస్థాన్‌కు చెందిన అర్షద్ నదీమ్‌లపైనే ఉంది. అయితే గ్లాస్గో వేదికగా శనివారం తెల్లవారుజామున జరిగిన ఫైనల్లో అందరి అంచనాలను తలకిందులు చేస్తూ శ్రీలంకకు చెందిన 23 ఏళ్ల రుమేష్ తరంగ పతిరగె సంచలన ప్రదర్శన చేశాడు. ఫైనల్లో ఏకంగా 89.75 మీటర్ల దూరం ఈటెను విసిరి పసిడి పతకాన్ని ముద్దాడాడు.

# అక్షరకలం
తెలుగు దినపత్రిక




## సినిమా
CINEMA



# ఫౌజీ కోసం భారీ చార్మినార్ సెట్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న ప్రతిష్టాత్మక పీరియడ్ యాక్షన్ డ్రామా ఫౌజీ పై అభిమానుల్లో రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. దర్శకుడు హను రాఘవపూడి తెరకెక్కిస్తున్న ఈ భారీ చిత్రానికి సంబంధించిన తాజా అప్‌డేట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సినిమా చిత్రీకరణ కోసం హైదరాబాద్‌లో భారీ స్థాయిలో చార్మినార్ సెట్ నిర్మిస్తుండటం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. సాధారణంగా చార్మినార్ నేపథ్యంలో సన్నివేశాలు చిత్రీకరించాలంటే పాతబస్తీ ప్రాంతాన్నే ఎంచుకుంటారు. అయితే 'ఫౌజీ' బృందం మాత్రం అందుకు భిన్నంగా నిర్ణయం తీసుకుంది. గచ్చిబౌలి–లింగంపల్లి ప్రధాన రహదారిలోని పాత అల్యూమినియం ఫ్యాక్టరీ ప్రాంగణంలో అసలు చార్మినార్‌ను తలపించేలా భారీ సెట్‌ను ప్రత్యేకంగా నిర్మిస్తోంది. నిజమైన కట్టడాన్ని పోలి ఉండేలా అత్యంత నైపుణ్యంతో ఈ సెట్‌ను రూపొంది స్తున్నట్లు తెలుస్తోంది. ప్రభాస్‌కు ఉన్న అపారమైన అభిమానుల ఆదరణను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. పాతబస్తీలో షూటింగ్ నిర్వహిస్తే వేలాది మంది అభిమానులు అక్కడికి చేరుకునే అవకాశం ఉండటంతో ట్రాఫిక్ సమస్యలు, భద్రతా ఇబ్బందులు తలెత్తే అవకాశముందని చిత్రబృందం భావించింది. షూటింగ్ ఎలాంటి ఆటంకాలు లేకుండా సజావుగా సాగేందుకు ప్రత్యేకంగా ఈ భారీ సెట్‌ను నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది. తాజా సమాచారం ప్రకారం ఆగస్టు 3 నుంచి ప్రారంభమైన ఈ షెడ్యూల్ దాదాపు 25 రోజుల పాటు కొనసాగనుంది. ఈ షెడ్యూల్‌లో ప్రభాస్ కీలక సన్నివేశాల్లో పాల్గొననున్నారని సమాచారం. ఈ దశ పూర్తయిన తర్వాత సినిమా చిత్రీకరణ దాదాపు 90 శాతం పూర్తవుతుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. అనంతరం పోస్ట్ ప్రొడక్షన్ పనులను వేగంగా పూర్తి చేసి విడుదలకు సిద్ధం చేయాలని మేకర్స్ ప్రణాళికలు సిద్ధం చేశారు. మైత్రీ మూవీ మేకర్స్ అధినేత వై. రవిశంకర్ స్పందిస్తూ, ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే డిసెంబర్ 3న 'ఫౌజీ' ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుందని స్పష్టం చేశారు. దాదాపు రూ.700 కోట్ల భారీ బడ్జెట్‌తో మైత్రీ మూవీ మేకర్స్, టీ–సిరీస్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. ఈ సినిమాతో ఇమాన్వి టాలీవుడ్‌కు కథానాయికగా పరిచయం కానుండగా, అనుపమ్ ఖేర్, మిథున్ చక్రవర్తి, జయప్రద వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. చారిత్రక నేపథ్యం, విజువల్ గ్రాండియర్, ప్రభాస్ స్టార్‌డమ్ కలయికతో 'ఫౌజీ' భారతీయ సినీ ప్రేక్షకులకు ఒక సరికొత్త అనుభూతిని అందించేందుకు సిద్ధమవుతోంది.




# డీప్‌ఫేక్ ఫోటోలపై మృణాల్ ఆగ్రహం

### తక్షణం తొలగించకపోతే చర్యలు

కృత్రిమ మేధను దుర్వినియోగం చేసి సృష్టించే డీప్‌ఫేక్ ఫొటోలు సెలబ్రిటీలను ఇబ్బంది పెడుతూనే ఉన్నాయి. ఇప్పుడు నటి మృణాల్ ఠాకూర్ ఈ డీప్‌ఫేక్ బారిన పడ్డారు. ఇటీవల ఎక్స్‌లోని ఒక పేజ్‌లో మృణాల్ మార్ఫింగ్ ఫొటోలు కన్పించాయి. అవి క్షణాల్లో వైరల్‌గా మారాయి. తాజాగా వీటిపై నటి స్పందిస్తూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నా డీప్‌ఫేక్ ఫొటోలను క్రియేట్ చేసి వాటిని సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం చట్టవిరుద్ధం. ఇలాంటి పనులు ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదు. తక్షణమే వాటిని తొలగించండి. లేదంటే న్యాయపరంగా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని మృణాల్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఇకపై ఈ ఫొటోలను ఎవరు షేర్ చేసినా.. వారిపై కూడా చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. గతంలో రష్మికతో పాటు పలువురు హీరోయిన్లు ఇలాంటి ఏఐ ఆధారిత డీప్‌ఫేక్ కంటెంట్ బారిన పడిన విషయం తెలిసిందే. ఈ కేసుల్లో కొందరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. నాటి ఫొటోలపై పలువురు ప్రముఖులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది అత్యంత హేయమైన చర్య అని అన్నారు. టెక్నాలజీ దుర్వినియోగం కాకుండా ఉండటానికి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.




# మత్స్యపారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా నూతి వెంకటేశం

అక్షర కలం : చిట్యాల


నూతి వెంకటేశం

నల్గొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలోని మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఎన్నికల్లో నూతి వెంకటేశం వర్గం ఘనవిజయం సాధించింది. నిన్న నిర్వహించిన పాలకవర్గ ఎన్నికల్లో మొత్తం తొమ్మిది స్థానాలకు గాను తొమ్మిది డైరెక్టర్ పీఠాలను కైవసం చేసుకుని రికార్డు విజయాన్ని నమోదు చేసింది. ?ఈ విజయం అనంతరం గురువారం నిర్వహించిన నూతన కార్యవర్గ ఎంపిక ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరిగింది. ఈ సమావేశంలో అధ్యక్షుడుగా నూతి వెంకటేశం ?ఉపాధ్యక్షుడుగా బైరగోని పెద్దస్వామి, ?కార్యదర్శి గుండెబోయిన రాజు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, ఉపాధ్యక్షులు మరియు కార్యదర్శి మాట్లాడుతూ తమపై నమ్మకంతో తొమ్మిదికి తొమ్మిది స్థానాల్లో గెలిపించిన మత్స్యకార సోదరులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలోని మత్స్యకారుల సంక్షేమానికి, సంఘం బలోపేతానికి నిరంతరం కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. ?కార్యవర్గ ఎంపిక అనంతరం గ్రామస్తులు, సంఘ సభ్యులు నూతన కార్యవర్గానికి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు మత్స్యకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జయశంకర్ సేవలు అమూల్యం

---జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

--ఘనంగా 92వ జయంతి వేడుకలు



అక్షరకలం నల్గొండ

తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా తన జీవితాన్ని ధార పోసిన మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 92 వ జయంతిని పురస్కరించుకొని, గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి ఆయన పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రొఫెసర్ జయశంకర్ చేసిన సేవలను కొనియాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ విద్యార్థి దశ నుండే తెలంగాణ భావజాలాన్ని వ్యాపింప చేశారని ,తెలంగాణ సిద్ధాంతకర్తగా ఆయన పేరు పేరొందారని అన్నారు.శిక్షణ సహాయ కలెక్టర్ ఎన్. శ్రీకాంత్ రెడ్డి, డిఆర్ఓ దశరథ్, సమాచార శాఖ సహాయ సంచాలకులు యు. వెంకటేశ్వర్లు, కలెక్టర్ కార్యాలయ ఏఓ మోతిలాల్, వివిధ విభాగాల అధిపతులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పుష్పాలు సమర్పించి ఘన నివాళులర్పించారు.

# నేరేడుగొమ్ము-కలకొండ తండా మార్గానికి మహర్దశ

- దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్



అక్షరకలం దేవరకొండ

గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్య ఇస్తోందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. గురువారం మండల పరిధిలోని నేరేడుగొమ్ము నుంచి కలకొండ తండా వరకు గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రూ.2 కోట్ల వ్యయంతో చేపడుతున్న బీటీ రోడ్డు (బ్యాలెన్సింగ్ వర్క్) నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రోడ్డు పూర్తయితే తండా ప్రజలకు సురక్షితమైన రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందన్నారు. రైతులు పంటలను మార్కెట్‌కు తరలించేందుకు, అత్యవసర వైద్య సేవలకు, విద్యార్థులకు ఈ రహదారి ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. సీఎంగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టాక తండాల్లో మౌలిక వసతుల కల్పనకు భారీగా నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు. ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, సర్పంచ్ పులికంటి సుధాకర్, మాజీ జడ్పీటీసీ కేతావత్ బాలు నాయక్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ బైరెడ్డి కొండల్ రెడ్డి, నాయకులు యుగేందర్ రెడ్డి, గిరి యాదయ్య, గడ్డం వెంకటయ్య, కొప్పుల సురేందర్ రెడ్డి, స్థానిక ఉపసర్పంచ్ పాల్గొన్నారు.

## గూడూరు అంగన్వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు

అక్షరకలం బిబినగర్



యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం గూడూరు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు, అన్నప్రాసన కార్యక్రమాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బింగి అలివేలు మంగ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

?ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. నవజాత శిశువులకు తల్లిపాలు ఎంతో విలువైనవని, అవి బిడ్డకు సంపూర్ణ పోషకాలను అందించడమే కాకుండా బలమైన రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయని తెలిపారు. తల్లిపాలు సులభంగా జీర్ణమై రొమ్ము క్యాన్సర్ వంటి వ్యాధుల నుండి తల్లులను, వివిధ ఇన్ఫెక్షన్ల నుండి పిల్లలను కాపాడతాయని పేర్కొన్నారు. ప్రతి తల్లి తమ బిడ్డకు తప్పనిసరిగా పాలు ఇచ్చి ఆరోగ్యంగా పెంచాలని సూచించారు. ?ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, చిన్న పిల్లలు, వారి తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగం.. కొలువుల సమ్మేళనం

## తెలంగాణ భావజాల వ్యాప్తికి ప్రొఫెసర్ జయశంకర్ జీవితాంతం కృషి

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

## జయశంకర్, గద్దర్ చిత్రపటాలకు నివాళులు

## నల్గొండ ఇందిరా భవన్ లో ప్రొఫెసర్ జయశంకర్ 92వ జయంతి, ప్రజాకవి గద్దర్ వర్ధంతి వేడుకలు

ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం

తెలంగాణ ఏర్పాటే తన జీవిత లక్ష్యంగా కృషిచేసిన మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. విద్యార్థి దశ నుండి చనిపోయే వరకు తెలంగాణ భావజాలాన్ని ప్రజల్లో నింపి తెలంగాణపై అవగాహన తీసుకొచ్చిన వ్యక్తి అని, నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన వ్యక్తుల్లో ప్రొఫెసర్ జయశంకర్ ముందు వరుసలో ఉంటారని అన్నారు. ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి సందర్భంగా గురువారం నల్గొండలోని ఇందిరా భవన్లో నిర్వహించిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలలో మంత్రి పాల్గొని ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంతేకాక గద్దర్ వర్ధంతి సందర్భంగా గద్దర్ చిత్రపటానికి కూడా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ కోసమే పుట్టిన వ్యక్తి అని, విద్యార్థి దశనుండే కాకుండా, పదవి విరమణ పొందిన తర్వాత కూడా






తెలంగాణ కోసం ఆయన కృషి చేశారని చెప్పారు. నీళ్లు, నిధులు, నియామకాలలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని పలు సందర్భాలలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ తెలంగాణ తెచ్చుకోవాల్సిన అవసరాన్ని తెలియజేశారని తెలిపారు. శ్రీకాంత్ చారి లాంటి అమరుల బలిదానాలు, కొండా లక్ష్మణ్ బాపూజీ వంటి వారి త్యాగాల ఫలితంగా తెలంగాణ వచ్చిందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 70,000 మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చామని, అంతేకాక మరో ఏడు వేల పోలీసు ఉద్యోగాలు నింపనున్నట్లు మంత్రి తెలిపారు. వీలైనంత త్వరలో స్కిల్ యూనివర్సిటీ, ఏటీసీలు, న్యాక్ సెంటర్ ద్వారా మరి కొంత మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయని తెలిపారు. నల్గొండ మున్సిపాలిటీ కార్పొరేషన్ గా ఏర్పాటైన తర్వాత సుమారు 2000 కోట్ల రూపాయలతో పనులు చేపట్టడం జరిగిందని, అవన్నీ పురోగతిలో ఉన్నాయని తెలిపారు. ఆగిపోయిన ఎస్ఎల్ బి సి సొరంగం పనులు కూడా నడుస్తున్నాయని, 700 మీటర్ల పని పూర్తయిందని, ఆగస్టు 2028 నాటికి ఎస్ఎల్బీ సి పూర్తి చేసి దేవరకొండ మొదలుకొని బ్రాహ్మణ వెల్లెముల వరకు అన్ని ప్రాంతాలకు సాగునీరు ఇచ్చి నల్గొండ జిల్లాలోని నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందించి సస్యశ్యామలం చేస్తామని, ఎంత కరువు వచ్చినా శ్రీశైలంలో డెడ్ స్టోరేజీ ఉన్నప్పటికి ఎస్ఎల్బీసీ ద్వారా పంటలకు సాగునీరు అందించే విధంగా డిజైన్ రూపొందించడం జరిగిందని పేర్కొన్నారు. .ఎస్ఎల్బీసీ తో పాటు, తెలంగాణ లోని పాలమూరు-రంగారెడ్డి, ఇతర ప్రాజెక్టులన్నింటిని పూర్తిచేసి తెలంగాణను సస్యశ్యామలం చేసినప్పుడే ప్రొఫెసర్ జయశంకర్ ఆత్మకు శాంతి చేకూరుతుందని తెలిపారు. ప్రపంచం ఉన్నంతవరకు ప్రొఫెసర్ జయశంకర్ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని మంత్రి తెలిపారు. అనంతరం మంత్రి గద్దర్ వర్ధంతిని పురస్కరించుకొని మాట్లాడుతూ తెలంగాణ కోసం కృషి చేసిన వారిలో గద్దర్ ఒకరని, ఆయన తన పాటల ద్వారా తెలంగాణలో ఊరూరా తిరుగుతూ పాటల ద్వారా ప్రజల్లో చైతన్యాన్ని తీసుకువచ్చారని తెలుపుతూ గద్దర్ కు ఘన నివాళులర్పించారు. నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ఆమీర్ అలీ, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య, గుమ్మల మోహన్ రెడ్డి ,కార్పొరేటర్లు, తదితరులు ఉన్నారు. అనంతరం మంత్రి ప్రజల నుండి విజ్ఞాపనలు స్వీకరించారు.

# కల్లుగీత కార్మికుల డిమాండ్లను తక్షణమే నెరవేర్చాలి

-- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

అక్షర కలం నకిరేకల్ నియోజకవర్గం

తెలంగాణ రాష్ట్రంలో కల్లుగీత కార్మికులకు ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తోందని నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య మండిపడ్డారు. రాష్ట్ర కల్లుగీత అధ్యక్షుల ఆధ్వర్యంలో నకిరేకల్ నియోజకవర్గం మీదుగా సాగుతున్న కల్లుగీత కార్మికుల చైతన్య యాత్ర'కు ఆయన ప్రత్యక్షంగా హాజరై పూర్తి సంఘీభావం తెలిపారు. ?ఈ సందర్భంగా చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో గీత కార్మికులకు రూ. 4,000 పింఛన్ సదుపాయం కల్పిస్తామని, ప్రమాద పరిహారం ను. 5 లక్షల నుండి రూ. 10 లక్షలకు పెంచుతామని ఇచ్చి న హామీలను ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని ధ్వజమెత్తారు. అంతేకాకుండా, గీత కార్మికుల ఉపాధి పరిరక్షణకు, తాటి-ఈత వన సంరక్షణ, సంక్షేమం మరియు ఆధునీకరణ చేస్తామని



చెప్పిన మాటలను తుంగలో తొక్కి కార్మికులను నట్టేట ముంచిందని ఆరోపించారు. గీత కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే ఇచ్చే ఎక్స్-గ్రేషియాను 60 వేల నుంచి ఏకంగా రూ. 5 లక్షలకు పెంచిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. అప్పట్లో ప్రమాదం జరిగిన కొన్ని రోజుల వ్యవధిలోనే బాధిత కుటుంబాల బ్యాంకు ఖాతాల్లో పరిహారం జమ అయ్యేదని వివరించారు.?రూ. 20 కోట్ల బకాయిలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ?ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రమాదవశాత్తు చనిపోయిన గీత కార్మికుల కుటుంబాలకు ఎక్స్-గ్రేషియా మంజూరు చేయకుండా తీవ్ర జాప్యం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు రూ. 20 కోట్లకు పైగా బకాయిలు నిలిపివేయడంతో బాధిత కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి దాపురించిందన్నారు. ?ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా దాదాపు 25,000 మంది గీత కార్మికులు కేవలం ఈ వృత్తిపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ?గీత కార్మికులకు హామీ ఇచ్చిన ప్రకారం 4,000 రూపాయల పింఛన్ అమలు చేయాలని, ?ప్రమాద పరిహారాన్ని రూ. 10 లక్షలకు పెంచి, పెండింగ్‌లో ఉన్న రూ. 20 కోట్ల ఎక్స్-గ్రేషియా బకాయిలను వెంటనే విడుదల చేయాలి డిమాండ్ చేశారు. ?వన సంరక్షణ, ఉపాధి ఆధునీకరణ కోసం అవసరమైన నిధులను తక్షణమే మంజూరు చేయాలన్నారు ?కార్మికుల న్యాయమైన డిమాండ్లు తీర్చేవరకు వారికి అండగా పోరాటాలు కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గీత నెల చైతన్య యాత్ర సభ్యులు, నకిరేకల్ నియోజకవర్గంగా ఉన్న కళ్ళుగీత కార్మిక సంఘం నేతలు పాల్గొన్నారు...

# ఆధ్యాత్మిక నిలయం... చింతపల్లి సాయిబాబా ఆలయం

--నాగార్జునసాగర్ రహదారిపై అలరారుతున్న దివ్య క్షేత్రం

--ప్రతి గురువారం వేలాదిగా తరలివస్తున్న భక్తజనం

---భక్తులకు కల్పతరువుగా సాయిబాబా దివ్య దర్శనం

అక్షరకలం దేవరకొండ





నల్గొండ జిల్లా చింతపల్లి మండల కేంద్రంలో వేంచేసి ఉన్న శ్రీ షిర్డీ సాయిబాబా దేవాలయం ఆధ్యాత్మిక శోభతో విలసిల్లుతోంది. హైదరాబాద్ - నాగార్జునసాగర్ ప్రధాన రహదారిపై నిర్మించిన ఈ ఆలయం, ఈ ప్రాంతంలోనే కాక దూర ప్రాంతాల నుండి వచ్చే ప్రయాణికులకు, భక్తులకు ఒక దివ్య ఆధ్యాత్మిక విశ్రాంతి నిలయంగా మారింది. నిత్య పూజలు, హారతులు, అన్నదాన కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం ఎల్లప్పుడూ భక్తిపారవశ్యంతో మురిసిపోతోంది.

--- షిర్డీని తలపించే రూపం...

ఆలయ గర్భగుడిలో కొలువుదీరిన శ్రీ షిర్డీ సాయిబాబా దివ్య మూర్తి అత్యంత శోభాయమానంగా, కరుణామయ దృష్టితో దర్శనమిస్తుంది. బాబావారి రూపాన్ని దర్శించుకున్న క్షణంలోనే భక్తుల మనస్సులో ఒక తెలియని భక్తి భావం, ఆనందం వెల్లువెత్తుతాయి. షిర్డీ క్షేత్రంలో జరిగే విధంగానే ఇక్కడ కూడా ప్రతిరోజూ వేకువజామున కాకడ హారతి, మధ్యాహ్న, సంధ్యా, షేజ్ హారతులు వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ అత్యంత నియమ నిష్టలతో నిర్వహిస్తున్నారు.

--విశేషంగా నిత్యాన్నదానం..

"అన్నదానం మహత్ పుణ్యం" అన్న బాబా బోధనలను పాటిస్తూ, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి గురువారం, విశేష పర్వదినాలలో భక్తులకు నిత్యాన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు. నాగార్జునసాగర్ రహదారిపై ప్రయాణించే వాహనదారులు, భక్తులు ఇక్కడ ఆగి బాబావారిని దర్శించుకుని ప్రసాదం స్వీకరిస్తుంటారు. శ్రీరామ నవమి, గురు పౌర్ణమి, ఉగాది మరియు సాయిబాబా పుణ్యతిథి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక ఉత్సవాలు, పల్లకీ సేవలు కన్నులపండువగా జరుగుతాయి.

---భక్తులకు సకల సౌకర్యాలు కల్పిస్తున్నాం...( ఆలయ కమిటీ చైర్మన్ కంటి ధనంజయ్య )

"బాబావారి ఆశీస్సులతో, దాతలు మరియు భక్తుల సహకారంతో ఈ ఆలయం రోజురోజుకూ అభివృద్ధి చెందుతోంది. ఇక్కడికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, నీడ, పార్కింగ్ వసతులు మరియు భద్రతా ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తున్నాం. ప్రతి గురువారం వేలాది మంది భక్తులకు అన్నదానం ఏర్పాటు చేస్తున్నాం. బాబావారి 'శ్రద్ధ - సబురి' మార్గంలో మేమంతా సేవకులుగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నాం."


--ఇక్కడ ప్రశాంతత లభిస్తుంది... (భక్తులు)

"మేము ప్రతి గురువారం కుటుంబసమేతంగా చింతపల్లి సాయిబాబా దేవాలయానికి వస్తుంటాం. ఇక్కడికి రాగానే ఎంతటి మానసిక ఒత్తిడి అయినా మాయమైపోతుంది. గర్భగుడిలో బాబావారి విగ్రహం చూస్తే సాక్షాత్తు షిర్డీలో ఉన్న అనుభూతి కలుగుతుంది. మా కుటుంబంలో ఏ చిన్న శుభకార్యం ఉన్నా లేదా సమస్య వచ్చినా మొదట బాబా పాదాల దగ్గర మొరపెట్టుకుంటాం."

# మూడుతరాల ఉద్యమానికి వంతెన ఆచార్య జయశంకర్

అక్షరకలం నల్గొండ

తెలంగాణ స్వీయ అస్తిత్వం, ప్రజాస్వామ్య పరివర్తన కోసం తన జీవితాన్ని అంకితం చేసి, మూడు తరాల ఉద్యమానికి వంతెనగా నిలిచిన వైతాళికుడు ఆచార్య జయశంకర్ అని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ జిల్లా అధ్యక్షుడు కట్టా అనంతరెడ్డి కొనియాడారు. ఆచార్య జయశంకర్ 92వ జయంతి సందర్భంగా నల్గొండ కోర్టు ఆవరణలోని బార్ హాల్లో ఐఏఎల్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అనంతరెడ్డి మాట్లాడుతూ.. స్వరాష్ట్రంలో సామాజిక న్యాయం, ప్రజాస్వామిక స్వేచ్ఛ సిద్ధిస్తుందని జయశంకర్ బలంగా నమ్మారని గుర్తుచేశారు. దేశంలో ప్రజాస్వామ్య విలువలను, రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి, ఉద్యమ ఆకాంక్షల సాధనకు సంఘటిత ప్రజా పోరాటాలు అవసరమని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఏఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లేపల్లి ఆదిరెడ్డి, నాయకులు మునగాల నారాయణరావు, గుండె వెంకటేశ్వర్లు, బ్రహ్మాచారి, పందుల సైదులు, బరిగల వెంకటేశ్వర్లు, న్యాయవాదులు అనంతుల శంకరయ్య, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# హామీలు అమలు చేయకపోతే అసెంబ్లీ ముట్టడి --- కల్లుగీత కార్మిక సంఘం హెచ్చరిక



అక్షరకలం నల్గొండ

తెలంగాణ కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారం, అమరుల స్ఫూర్తి, ఎన్నికల హామీల అమలే లక్ష్యంగా చేపట్టిన "అమరుల యాదిలో.. గీతన్నల చైతన్య యాత్ర" గురువారం నల్లగొండ క్లాక్‌టవర్ సెంటర్‌కు చేరుకుంది. అక్కడి నుంచి టీఎన్‌జీవో భవన్ వరకు నిర్వహించిన భారీ ర్యాలీ అనంతరం, జిల్లా అధ్యక్షుడు కొండ వెంకన్న అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. ఈ సభలో రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల రమణ, ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, గీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇన్ని నెలలైనా రూ.4 వేల పెన్షన్, రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా, వైన్‌షాపుల్లో 25శాతం రిజర్వేషన్ సహా ఏ ఒక్క హామీనీ నెరవేర్చలేదని విమర్శించారు. ప్రమాదాలకు గురైన కార్మికులకు చెల్లించాల్సిన రూ.20 కోట్ల ఎక్స్‌గ్రేషియా బకాయిలను వెంటనే విడుదల చేయాలని, 50 ఏళ్లు దాటిన ప్రతి కార్మికుడికి పెన్షన్, అందరికీ 'కాటమయ్య రక్షణ కవచం' అందించాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 18లోపు ట్యాంక్‌బండ్‌పై సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ప్రతిష్ఠాపన ప్రక్రియ ప్రారంభించకపోతే సంఘమే స్వయంగా విగ్రహాన్ని ఏర్పాటు చేస్తుందని, సమస్యలు తీర్చకపోతే సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో లక్షలాది మందితో అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అమరుల యాదిలో గీతన్నల చైతన్య యాత్ర బృందం సభ్యులు ఎలుగురి గోవిందు, గౌలి వెంకన్న, బాల్య వెంకట మల్లయ్య, వి. వెంకట నరసయ్య, గౌని సాంబయ్య, చెరుగోని సీతారాములు, మడ్డి అంజిబాబు, నల్గొండ జిల్లా గౌరవాధ్యక్షులు పామనగుండ్ల అచ్చాలు, రాచకొండ వెంకట్ గౌడ్, పాలకూరి జగన్, ఉప్పల గోపాల్, గీత కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పదవుల ఆశ చూపి ముంచుడేనా

### --కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిలువేరు పాల అంజయ్య

అక్షర కలం, చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం: కాంగ్రెస్ పార్టీని,సర్పంచ్,జిల్లా నాయకులను నమ్ముకుని ఏండ్ల తరబడిగా పార్టీలో పని చేస్తే కనీసం పిఎసిఎస్ కమిటీ డైరెక్టర్ పదవి కూడా ఇవ్వరా అని చిలువేరు(పాల) అంజయ్య ఆవేదన వ్యక్తం చేశారు.గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.ఎంతోకాలంగా కాంగ్రెస్ పార్టీ,నాయకులను నమ్మి పార్టీ కోసం పని చేస్తే పదవులు ఇస్తానని ఆశ చూపి ఇవ్వడం లేదని ఆయన ఆరోపించారు.ఎమ్మెల్యే,ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి నిజాయితీగా పని చశానన్నారు.గ్రామ పంచాయతీ ఎన్నికల ముందు ఉప సర్పంచ్ పదవి ఇస్తానని ఇవ్వలేదన్నారు.అనంతరం వార్డు మెంబర్ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం కల్పిస్తామని మొండి చేయి చూపించారన్నారు.మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ గా నామినేటెడ్ పదవి ఇస్తామని కొంతకాలం ఆశ చూపారన్నారు.ఇవన్నీ పోనీ తప్పకుండా పిఎసిఎస్ డైరెక్టర్ పదవి ఇస్తామని తన పేరు కాకుండా ఇతరుల పేర్లను ప్రపోజ్ చేసినట్లు ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీలో తనకు ఇంత అన్యాయం జరిగాక పార్టీలో ఎందుకు ఉండాలని ఆయన ప్రశ్నించారు.అవసరమైతే పార్టీ మారేందుకైనా సిద్ధమేనన్నారు.

## మానవత్వం చాటుకున్న రైల్వే ఎంప్లాయ్ తుమ్మల చంద్రశేఖర్

వీణవంక ఆగస్టు6 ( అక్షర కలం ):



వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నేరెళ్ల శ్రీరామ్ కు కొంతకాలం క్రితం బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో హాస్పిటల్ లో చికిత్స కోసం దాదాపు 12 లక్షల రూపాయలు ఖర్చు చేశాడు ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే ఉండడంతో ప్రస్తుతం వైద్య ఖర్చులకు ఇబ్బంది ఏర్పడింది దీంతో విషయం తెలుసుకున్న జమ్మికుంట మండలం కొరపెల్లి గ్రామానికి చెందిన రైల్వే ఎంప్లాయ్ తుమ్మల చంద్రశేఖర్ తన బాల్యమిత్రుడు నేరెళ్ల శ్రీరామ్ ఇంటికి వెళ్లి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి తమ వంతు సాయంగా ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు..

## దేశాయిపల్లిలో బీఎల్‌ఓలతో సమీక్ష సమావేశం...

వీణవంక, ఆగస్టు6 ( అక్షర కలం ):

వీణవంక మండలంలోని దేశాయిపల్లి గ్రామంలో సర్ కార్యక్రమం పూర్తిస్థాయిలో విజయవంతంగా పూర్తికావడంతో బీఎల్‌ఓలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ యాసర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, సర్ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన బీఎల్‌ఓలను అభినందించారు. ప్రజలకు సేవలు అందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గాలేటి సురేందర్ రెడ్డి, దాగు అశోక్ రెడ్డి, చింతలపురి సంపత్ రెడ్డి, ఏడెల్లి అభిలాష్ రెడ్డి, నల్ల కొండాల్ రెడ్డి, నల్లగొని శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే బిఎల్‌ఓ, బిల్‌ఎ లు చింతలపురి రమాదేవి, కాంపెల్లి లక్ష్మిప్రియతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది హాజరయ్యారు...



# భద్రాచలం--వాజేడు రహదారికి మోక్షం కల్పించండి

### వారం రోజుల్లో పనులు ప్రారంభం కాకపోతే కాంట్రాక్టర్‌ను మార్చాలి: ఏపీ ఆర్‌అండ్‌బీ మంత్రికి మంత్రి తుమ్మల విజ్ఞప్తి

### 100 కి.మీ. ప్రయాణానికే మూడు గంటలు.. ప్రజల ఆవేదనకు స్పందించిన మంత్రి తుమ్మల

అక్షర కలం/ ఖమ్మం ఉమ్మడి బ్యూరో:

భద్రాచలం నుంచి వాజేడు వరకు అధ్వాన్నంగా మారిన రహదారికి తక్షణమే మోక్షం కల్పించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు ఆంధ్రప్రదేశ్ రోడ్లు--భవనాల శాఖ మంత్రి శ్రీ బీసీ జనార్దన్‌రెడ్డిని కోరారు. బుధవారం ఈ మార్గంలో ప్రయాణించిన సందర్భంగా రహదారి దుస్థితిని చూసిన స్థానికులు మంత్రిని అడ్డుకుని తమ సమస్యలను వివరించారు. గతంలో మీరు ఆర్‌అండ్‌బీ మంత్రిగా ఉన్నప్పుడు ఈ రహదారి నిర్మాణం జరిగిందని, అనంతరం ఇప్పటివరకు ఎలాంటి మరమ్మతులు, అభివృద్ధి పనులు చేపట్టలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం 100 కిలోమీటర్ల ప్రయాణానికే మూడు గంటల సమయం పడుతోందని, ఏళ్లుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రజలు తెలిపారు.ప్రజల సమస్యలను విన్న వెంటనే స్పందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆంధ్రప్రదేశ్ ఆర్‌అండ్‌బీ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డికి, సంబంధిత అధికారులకు, తెలంగాణ ఆర్‌అండ్‌బీ ఉన్నతాధికారులకు ఫోన్ చేసి పరిస్థితిని వివరించారు. రహదారి మరమ్మతులు, అభివృద్ధి పనులను అత్యవసరంగా ప్రారంభించి ప్రజల కష్టాలకు ముగింపు పలకాలని విజ్ఞప్తి చేశారు. వారం రోజుల్లో పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటానని మంత్రి తుమ్మల స్థానికులకు హామీ ఇవ్వడంతో వారు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ, రహదారి అభివృద్ధి పనులకు ఇప్పటికే పరిపాలనా అనుమతులు లభించినప్పటికీ కాంట్రాక్టర్ ఇప్పటివరకు పనులు ప్రారంభించకపోవడం ఆందోళనకరమని మంత్రి జనార్దన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వారం రోజుల్లోగా పనులు ప్రారంభం కాకపోతే ప్రస్తుత కాంట్రాక్టర్‌ను తొలగించి, కొత్త టెండర్లు పిలిచి పనులను



వేగవంతం చేయాలని కోరారు. దీనిపై మంత్రి జనార్దన్‌రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.భద్రాచలం--వాజేడు రహదారి అభివృద్ధి పనులు మొత్తం మూడు ప్యాకేజీలుగా చేపట్టనున్నారు. భద్రాచలం నుంచి ఏటపాక వరకు ఆంధ్రప్రదేశ్ పరిధిలోని 7.8 కిలోమీటర్ల రహదారిని రూ.3.70 కోట్లతో అభివృద్ధి చేయనున్నారు. ఏటపాక నుంచి చర్ల మండలంలోని సుబ్బంపేట వరకు 56.8 కిలోమీటర్ల మేర భద్రాద్రి డివిజన్ పరిధిలో రూ.67.58 కోట్లతో పనులు చేపట్టనున్నారు. సుబ్బంపేట నుంచి వాజేడు వరకు ములుగు డివిజన్ పరిధిలోని 48 కిలోమీటర్ల రహదారిని రూ.44 కోట్లతో నిర్మించనున్నారు. మొత్తం 112.6 కిలోమీటర్ల పొడవున సుమారు రూ.115.28 కోట్ల వ్యయంతో ఈ రహదారి అభివృద్ధి కానుంది.ఈ పనులను ఆంధ్రప్రదేశ్ చీఫ్ ఇంజినీర్ శ్రీనివాసరెడ్డి, తెలంగాణ చీఫ్ ఇంజినీర్ బీవీ రావు పర్యవేక్షించనుండగా, భద్రాచలం, ములుగు ఈఈలు క్షేత్రస్థాయిలో అమలును పర్యవేక్షించనున్నారు. ముఖ్యంగా భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయానికి వచ్చే లక్షలాది మంది భక్తులు రహదారి దుస్థితి కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని మంత్రి తుమ్మల అధికారులను కోరారు.

## రౌడీ, హిస్టరీ షీటర్ల పై నిరంతర నిఘా ఉంచాలి

### ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు. -- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల ఆగస్టు 6 (అక్షర కలం)

శాంతిభద్రతల పరిరక్షణకు ఎలాంటి విఘాతం కలగకుండా రౌడీ షీట్లు, హిస్టరీ షీట్లలో ఉన్న వ్యక్తులపై నిరంతర నిఘా కొనసాగించాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పోలీసు అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా పోలీస్



కార్యాలయంలో రౌడీ, హిస్టరీ, సస్పెక్ట్ షీట్ల నిర్వహణ, తరుచూ నేరాలకు పాల్పడే వ్యక్తులపై తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రౌడీ షీట్లు, హిస్టరీ షీట్లలో ఉన్న వ్యక్తుల ప్రవర్తన, కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని సూచించారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే అవకాశమున్న వ్యక్తులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అవసరమైన సందర్భాల్లో బైండోవర్ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.పాత నేరస్థులు తిరిగి నేరాలకు పాల్పడకుండా వారిపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల వివరాలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని అన్నారు. రౌడీ, హిస్టరీ అనుమానాస్పద,అల్లర్లు లో ప్రమేయం ఉన్నవారిని ప్రతి నెల పోలీస్ స్టేషన్ కు పిలిపించి వివరాలు తీసుకోవాలని అన్నారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపడం జరుగుతుందని శాంతియుత వాతావరణానికి భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డీఎస్పీలు పురుషోత్తం రెడ్డి, రాములు, రవికుమార్, సీఐలు కరుణాకర్, సుధాకర్, రామ్ నరసింహారెడ్డి, రాజ్‌కుమార్, సురేష్‌బాబు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## 5 కోట్ల 49 లక్షల రూపాయలతో వైద్య పరికరాల కొనుగోలుకు ఆమోదం

### సిద్దిపేట్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి కమిటీ సమావేశంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్యే తన్నీర్ హరీష్ రావు

అక్షర కలం, సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఆగస్టు 6 :

సిద్దిపేట గవర్నమెంట్ జనరల్ ఆస్పత్రిలో 5 కోట్ల 49 లక్షల రూపాయలతో వైద్య పరికరాల కొనుగోలుకు హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ ఆమోదం తెలిపింది. గురువారం జిల్లా కలెక్టర్ హైమావతి అధ్యక్షతన సిద్దిపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు పాల్గొన్నారు. సిద్దిపేట ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో సేవలందిస్తున్న వైద్యులు మరియు వైద్య సిబ్బంది వివరాలను సరిగా అందించడంలో విఫలమైన జిజిహెచ్ సూపరింటెండెంట్ మరియు ఇతర వైద్యులపై మంత్రిఎమ్మెల్యే మరియు జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని దానిలో భాగంగా సిద్దిపేట జనరల్ ఆస్పత్రిలో కూడా నాణ్యమైన సేవలను అందిస్తుందని అన్నారు. సిద్దిపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రీలో అందుబాటులో ఉన్న నాణ్యమైన, అత్యాధునిక వైద్య సేవలు ఆశించినంతగా జిల్లా ప్రజలకు అందడం లేదని వైద్య సేవలు మరింత సమర్థవంతంగా అందేలా అధికారులు, వైద్యులు సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. సిద్దిపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, నర్సింగ్ కళాశాలలో ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలను పరిశీలించి, వాటి భర్తీకి అవసరమైన ప్రతిపాదనలను తక్షణమే ప్రభుత్వానికి పంపాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి అభివృద్ధికి అవసరమైన అదనపు నిధుల కోసం ప్రభుత్వం, జిల్లా ఇంచార్జ్ మంత్రికి సమగ్ర నివేదిక సమర్పించాలని సూచించారు. ఆశా కార్యకర్తలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా సిద్దిపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అందిస్తున్న ప్యాలియేటివ్ కేర్



సేవలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే పీజీ వైద్య విద్యార్థుల సహకారంతో ఆర్‌బీఎస్‌కే ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లోని విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. కంటి, వినికిడి లోపాలు ఉన్న పిల్లలను గుర్తించి సకాలంలో మెరుగైన చికిత్స అందించాలని, జిల్లాలోని 56 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా వైద్య పరీక్షలను మరింత విస్తృతంగా నిర్వహించాలని ఆదేశించారు.అనవసరంగా సీ-సెక్షన్ ప్రసవాలు నిర్వహిస్తున్న ప్రైవేట్ ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకోవాలని, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమీక్ష నిర్వహించాలని సూచించారు. ఆసుపత్రిలో రోగులకు అందించే ఆహారం నిబంధనలకు అనుగుణంగా నాణ్యతతో ఉండేలా పర్యవేక్షించాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు అవసరమైన అన్ని వైద్య పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో కూడా అందుబాటులో లేని అత్యాధునిక వైద్య పరికరాలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉన్నాయని, ఈ విషయాన్ని ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులకు రిఫర్ చేసే రోగులను ప్రభుత్వ అంబులెన్స్ ద్వారానే తరలించాలని ఆదేశించారు.ఆసుపత్రికి అవసరమైన చిన్న చిన్న రిపేర్లు త్రాగునీరు సమస్య రాకుండా చూసుకోవాలని, ఎమర్జెన్సీ సర్వీసులలో సీనియర్ డాక్టర్లు అందుబాటులో ఉండి ఆసుపత్రికి వచ్చే రోజులు ఇతర ప్రైవేట్ ఆస్పత్రులకు తిరిగి వెళ్లకుండా సేవలందించాలని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీశ్‌రావు మాట్లాడుతూ సిద్దిపేట జనరల్ ఆస్పత్రి ద్వారా జిల్లా ప్రజలకు సత్వర వైద్య సేవలు అందించాలనేదే లక్ష్యమని ఆ దిశగా ఆస్పత్రి వైద్యులు సేవలందించాలని అన్నారు. ఆసుపత్రికి అవసరమైన అనేక వైద్య పరికరాలను అందించడం జరిగిందని తెలిపారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ మరియు వైద్యులు రెగ్యులర్ గా విధులకు హాజరు కావడం లేదని తన దృష్టికి వచ్చిందని, అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలన్నారు. పాలియేటికేర్ సేవలు, పీడియాట్రిక్ కేర్ సేవలు, కీమోథెరపీ, ఆస్పత్రి అంబులెన్స్, ఇన్ పేషంట్ రోగులకు అందించే ఆహారం, వైద్య పరీక్ష సేవలు, ఎన్ఆర్ఐ, సిటీ స్కాన్ తదితర అన్ని సేవలు సమర్థవంతంగా అందించాలని అన్నారు. డీ-అడిక్షన్ సెంటర్ ద్వారా ప్రత్యేక వైద్య సేవలు అందించడంతో పాటు ఆర్‌బీఎస్‌కే కార్యక్రమం ద్వారా కంటి, వినికిడి సమస్యలు ఉన్న పిల్లలను గుర్తించి వారికి సకాలంలో చికిత్స అందించాలని పేర్కొన్నారు. క్యాన్సర్ రోగులకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో కీమోథెరపీ సేవలు అందుబాటులో ఉన్న విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని, జిల్లాలోని 56 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా సీజనల్ వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు.గర్భిణులకు అవసరమైన టిఫా స్కాన్లు ప్రభుత్వ వ్యవస్థలోనే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, అనవసర సీ-సెక్షన్లు నిర్వహిస్తున్న ప్రైవేట్ ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందించే ఆహారం నాణ్యతపై ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగించాలని, ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజల్లో విశ్వాసం పెంపొందేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మరియు శాసనసభ్యులు హరీష్ రావులు పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీకిరణ్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సంగీత షా, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ధనరాజ్, వైద్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

## ముల్కీ ఉద్యమం నుండి తొలిదశ మలిదశ తెలంగాణ ఉద్యమ దశల్లో ఉద్విగ్న భాగస్వామి ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఒక్కరే. ---- తెలంగాణ ఉద్యమ సీనియర్ నాయకులు సిలువేరి సత్యనారాయణ.

అక్షర కలం ఇల్లందు ప్రతినిధి :-

ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా గురువారం కీర్తిశేషులు జయశంకర్ సార్ చిత్రపటానికి బి ఆర్ఎస్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ కార్యాలయం లో తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సీనియర్ నాయకులు సిలి వేరి సత్యనారాయణ ఆధ్వర్యంలో బి ఆర్ఎస్ పార్టీ శ్రేణులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఇల్లందు మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇన్చార్జి బానోత్ హరిప్రియ నాయక్ ఆదేశాల ప్రకారం తెలంగాణ బి ఆర్ఎస్ పార్టీ సిద్ధార్థకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సిలువేరి సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ భావజాల వ్యాప్తికి జయశంకర్ సార్ చేసిన కృషిని మరువలేనిదని ఉద్యమాన్ని ముందుకు వెళ్లేందుకు జయశంకర్ సార్ చేసిన కృషి మరువలేనిది అని అన్నారు. ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ (ఆగస్ట్ 6, 1934 -- జూన్ 21, 2011) తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త, దార్శనికుడు అని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే తన జీవితాశయంగా భావించి, ఆజన్మ బ్రహ్మచారిగా, నిస్వార్థ జీవితాన్ని గడిపిన మహనీయుడని ఆయన కొనియాడారు.ఆయనను ప్రజలు ప్రేమగా 'జయశంకర్ సార్' అని పిలుచుకుంటారని అని గుర్తు చేశారు.1952లో విద్యార్థి దశ నుంచే ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారని అని,నాన్-ముల్కీ ఉద్యమం, మరియు 1969 తొలి దశ తెలంగాణ ఉద్యమంలోనూ క్రియాశీల పాత్ర పోషించార నితెలిపారు.తెలంగాణ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో, ఉద్యమకారులను నడిపించడంలో దిక్సూచిలా నిలిచారని అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఏర్పాటులో తొలి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ కు మార్గదర్శిగా, వెన్నంటి నిలిచార ని గుర్తు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును కళ్లారా చూడాలని ఆయన కోరిక నెరవేరకముందే 2011 జూన్ 21న ప్రొఫెసర్ జయశంకర్ సార్ కన్నుమూశారని,ఆయన జ్ఞాపకార్థం రాష్ట్ర ఏర్పాటు సిద్ధించిన తర్వాత తొలి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు ఆయన పేరు పెట్టడం జరిగిందన్నారు.గురుకుల వ్యవసాయ విశ్వవిద్యాలయానికి కూడా ఆయన పేరును పెట్టి సార్థకం చేశారని తెలిపారు. తెలంగాణ ప్రజల గుండెల్లో తెలంగాణ ఆత్మగౌరవాన్ని నింపిన గొప్ప వ్యక్తిగా ఆయన చరిత్రలో నిలిచిపోయారు అని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మండలం మాజీ వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్, తెలంగాణ ఉద్యమ సీనియర్ నాయకులు హరి గోపాల్ శర్మ, ఇల్లందు పట్టణ మాజీ ఉపాధ్యక్షురాలు కడగండ్ల నారాయణమ్మ, ఇల్లందు పట్టణ నాయకులు పాబోలు.కిరణ్, షేక్ పాష, మహమ్మద్ పాష, ఇల్లందు పట్టణ యువజన నాయకులు గిన్నారపు.రాజేష్, సత్తాల.హరికృష్ణ, ఎస్.కె.చాంద్ పాషా, బిపిన్ నాయక్, నెమలి. నిఖిల్, కొంటూ.రవి కాంత్,కుంజా. సతీష్, గైని.శ్రీహరి, ఇల్లందు మండల యువజన నాయకులు భూక్య సురేష్,మండల నాయకులు పూదూరి.లక్ష్మీనారాయణ, ఈర్ల శీను, బోడో లోకియా, వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.



# తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్‌కు ఘన నివాళులు అర్పించిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి:



హైదరాబాద్ కరస్పాండెంట్: ఆగస్టు 6, ( అక్షర కలం )

తెలంగాణ సిద్ధాంతకర్త,ప్రముఖ విద్యావేత్త,ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి మేధోబలంగా నిలిచిన ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఎల్.బి.నగర్ వద్ద ఉన్న వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన ఎల్.బి.నగర్ శాసనసభ్యులు శ్రీ.దేవిరెడ్డి సుధీర్ రెడ్డి .ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ సార్ జీవితాంతం అంకితభావంతో కృషి చేశారని,ఆయన చూపిన మార్గం భావితరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు.తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం,హక్కుల పరిరక్షణ కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన అందించిన మేధోపరమైన మార్గదర్శకత్వం,త్యాగం,నిబద్ధత ఎప్పటికీ మరువలేనివని తెలిపారు.జయశంకర్ సార్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,అందోజు సత్యంచారి,పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు,అభిమానులు మరియు స్థానిక ప్రజలు పాల్గొని జయశంకర్ సార్‌కు ఘన నివాళులర్పించారు.

# సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టిన 'సంయుక్త స్కూల్' బోనాల వేడుకలు

సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..




సంగారెడ్డి జిల్లాలోని సంయుక్త స్కూల్ ఆవరణలో ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని బోనాల సంబరాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తెలంగాణ సాంప్రదాయ దుస్తుల్లో పాల్గొని బోనాలు సమర్పించడం, పోతురాజు, అమ్మవారి వేషధారణలు, సాంస్కృతిక ప్రదర్శనలతో వేడుకలను ఆకట్టుకునేలా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమక్షంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించగా, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులతో కలిసి జ్ఞాపకార్థంగా గ్రూప్ ఫోటోలు దిగారు. పాఠశాల ప్రతినిధులు మాట్లాడుతూ, విద్యార్థుల్లో సాంస్కృతిక విలువలు, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ భావజాలానికి ఆచార్య జయశంకర్ మార్గదర్శి

## జయశంకర్ సేవలు చిరస్మరణీయం: కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్‌నగర్, ఆగస్టు 6 (అక్షర కలం):

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు జీవితాంతం అంకితభావంతో కృషి చేసిన మహనీయుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అన్నారు. ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా గురువారం మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర అవసరాన్ని శాస్త్రీయంగా, చారిత్రకంగా దేశానికి వివరించి ఉద్యమానికి భావజాలాన్ని అందించిన గొప్ప విద్యావేత్త, మేధావి, ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ఆచార్య జయశంకర్ అని కొనియాడారు. తెలంగాణ ఆవిర్భావానికి ఆయన చేసిన సేవలు, త్యాగాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. సమాజ అభ్యున్నతి, ప్రాంతీయ సమాన అభివృద్ధి, సామాజిక న్యాయం కోసం ఆచార్య జయశంకర్ నిరంతరం



పాటుపడ్డారని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. యువత ఆయన జీవితం నుంచి స్ఫూర్తి పొందుతూ సమాజాభివృద్ధికి తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. అనంతరం రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, జిల్లా రెవెన్యూ అధికారి నిర్మలతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమం గౌరవప్రదంగా నిర్వహించబడింది.

# ఆగస్టు 15 వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు

## స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

## శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలి.. లోపాలకు తావుండొద్దు

## అధికారులకు జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశాలు

మహబూబ్‌నగర్, ఆగస్టు 6. అక్షర కలం :

ఆగస్టు 15న నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా ప్రతి శాఖకు అప్పగించిన బాధ్యతలను సమయానికి పూర్తి చేయాలని స్పష్టం చేశారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణకు సంబంధించిన ముందస్తు ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వేడుకల నిర్వహణలో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన కలెక్టర్, అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరేడ్ గ్రౌండ్‌లో తాగునీరు, పారిశుధ్యం, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని నగరపాలక సంస్థ కమిషనర్‌కు సూచించారు. జిల్లా ప్రగతిని ప్రతిబింబించేలా ముఖ్య అతిథి ప్రసంగాన్ని సిద్ధం చేయాలని జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారిని ఆదేశించారు. సభలో ధ్వని వ్యవస్థ ఎలాంటి




అంతరాయం లేకుండా ఉండేందుకు పబ్లిక్ అడ్రస్ సిస్టమ్‌ను సమర్థంగా ఏర్పాటు చేయాలని సమాచార శాఖ అధికారులకు సూచించారు. వేదికను పూలతో ఆకర్షణీయంగా అలంకరించాలని ఉద్యాన శాఖను ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేసేలా అన్ని శాఖలు శకటాలు, ప్రదర్శన స్టాళ్లను ఏర్పాటు చేయాలని తెలిపారు. విద్యార్థులతో దేశభక్తి, జాతీయ సమైక్యతను ప్రతిబింబించే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. వేడుకలకు హాజరయ్యే ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా షామియానాలు, కూర్చునే ఏర్పాట్లు చేయాలని ఆర్డీవోకు సూచించారు. నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా విద్యుత్ శాఖ చర్యలు తీసుకోవాలని, అత్యవసర వైద్య సేవల కోసం వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. అగ్నిప్రమాదాల నివారణకు అగ్నిమాపక వాహనాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. వివిధ శాఖల్లో విశిష్ట సేవలు అందించిన ఉద్యోగులకు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రశంసాపత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఇందుకోసం గత రెండేళ్లుగా ఉత్తమ సేవలు అందించిన ఇద్దరు ఉద్యోగుల పేర్లను పూర్తి వివరాలతో ఈ నెల 10వ తేదీలోపు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పంపించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ఆర్ అండ్ బీ శాఖ ద్వారా బ్యారికేడ్లు ఏర్పాటు చేయాలని, సంక్షేమ పథకాల లబ్ధిదారులకు అందజేసే ప్రయోజనాలకు సంబంధించిన జాబితాను సిద్ధం చేయాలని సూచించారు. వేడుకల ఏర్పాట్లను ప్రారంభం నుంచి ముగింపు వరకు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ ప్రతి పని నిర్ణీత గడువులో పూర్తయ్యేలా చూడాలని ఆర్డీవో నవీన్‌కు కలెక్టర్ ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, డీఆర్ఓ నిర్మల, ఆర్డీవో నవీన్‌తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పిల్లిగుండ్ల కాలనీలో కొత్త వీధి దీపాల ఏర్పాటు కౌన్సిలర్ టీఎన్ఆర్ జగదీశ్ చొరవతో సమస్యకు శాశ్వత పరిష్కారం -- వర్షాకాలంలో ప్రజలకు భద్రత, మెరుగైన వెలుతురు

గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి

వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, రాత్రి వేళల్లో సురక్షితమైన వాతావరణం కల్పించాలనే లక్ష్యంతో గద్వాల్ మున్సిపాలిటీ 25వ వార్డు పరిధిలోని పిల్లిగుండ్ల కాలనీలో కొత్త ఎల్ఈడీ వీధి దీపాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వార్డు కౌన్సిలర్ టీఎన్ఆర్ జగదీశ్ ప్రత్యేక చొరవ తీసుకొని సమస్య పరిష్కారానికి కృషి చేశారు. కాలనీలో అనేక ప్రాంతాల్లో వీధి



దీపాలు లేకపోవడంతో రాత్రి సమయంలో మహిళలు, వృద్ధులు, విద్యార్థులు మరియు ఇతర ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు కౌన్సిలర్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన కౌన్సిలర్ టీఎన్ఆర్ జగదీశ్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ జయలక్ష్మి నరసింహులుతో చర్చించి కొత్త వీధి దీపాలను మంజూరు చేయించారు. అనంతరం మున్సిపల్ అధికారుల సమన్వయంతో అవసరమైన ప్రాంతాల్లో కొత్త ఎల్ఈడీ వీధి దీపాలను ఏర్పాటు చేసి ప్రారంభించారు. దీంతో కాలనీలో రాత్రివేళల్లో వెలుతురు మెరుగుపడటంతో పాటు ప్రజల రాకపోకలు సులభంగా మారాయి. వర్షాకాలంలో పాములు, విషపురుగులు వంటి ప్రమాదాల నుంచి కూడా ప్రజలకు కొంతవరకు రక్షణ కలుగుతుందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

ఈ సందర్భంగా కౌన్సిలర్ టీఎన్ఆర్ జగదీశ్ మాట్లాడుతూ, "ప్రజల సమస్యల పరిష్కారమే నా ప్రధాన లక్ష్యం. వార్డులో మౌలిక వసతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ ప్రతి సమస్యను దశలవారీగా పరిష్కరిస్తాం. ప్రజలకు అవసరమైన ప్రతి సౌకర్యాన్ని అందించేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను" అని తెలిపారు. కొత్త వీధి దీపాల ఏర్పాటుతో సంతోషం వ్యక్తం చేసిన కాలనీవాసులు, తమ విజ్ఞప్తికి వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించిన మున్సిపల్ ఛైర్‌పర్సన్ జయలక్ష్మి నరసింహులు మరియు కౌన్సిలర్ టీఎన్ఆర్ జగదీశ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు, స్థానిక నాయకులు, యువకులు, మహిళలు మరియు కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమానికి వెన్నెముకగా నిలిచిన మహనీయుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్.. జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి.

అక్షరకలం రంగారెడ్డి

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసిన మహనీయుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి పేర్కొన్నారు.ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి సందర్భంగా గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి,నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమ



చరిత్రలో ఆచార్య జయశంకర్ పాత్ర చిరస్మరణీయమని అన్నారు. 1969 తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని ఉద్యమానికి మార్గదర్శకుడిగా, సలహాదారుడిగా విశేష సేవలు అందించారని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమానికి వెన్నెముకగా నిలిచి రాష్ట్ర సాధన కోసం నిరంతరం కృషి చేశారని కొనియాడారు. విద్యార్థి దశ నుంచే తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలు, అసమానతలపై పోరాటం చేసి తెలంగాణ ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని నింపిన మహోన్నత వ్యక్తిగా ఆయన నిలిచారని, మలిదశ తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ ముఖ్య పాత్ర పోషించారని అన్నారు. అధ్యాపకుడిగా అనేక మంది విద్యార్థులకు మార్గనిర్దేశం చేస్తూ వృత్తిపట్ల నిబద్ధత, సమాజం పట్ల బాధ్యత, తెలంగాణ పట్ల అంకితభావాన్ని పెంపొందించారని కలెక్టర్ అన్నారు. ఆయన ఆశయాలు, ఆదర్శాలను ప్రతి ఒక్కరూ అనుసరిస్తూ రాష్ట్ర అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.చదువు ప్రతి ఒక్కరి జీవితాన్ని మార్చే శక్తి కలిగిన సాధనమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి చిన్నారి నాణ్యమైన విద్యను పొందేలా సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల నుంచి పాఠశాలల వరకు విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేయాలని సూచించారు. విద్య అనేది కేవలం పుస్తక విజ్ఞానానికే పరిమితం కాకుండా జ్ఞానం, విలువలు, క్రమశిక్షణ, మంచి వ్యక్తిత్వాన్ని పెంపొందించే సాధనంగా ఉండాలని పేర్కొన్నారు.పిల్లలు తమ ఆశయాలను సాకారం చేసుకునేలా వారిని ప్రోత్సహించాలని, ప్రతి చిన్నారి విద్యాభివృద్ధికి అందరూ కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు.బీసీ ఫ్రంట్ చైర్మన్ జి.మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ చేసిన త్యాగాలు, సేవలు చిరస్మరణీయమని, తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను ప్రజల్లో చైతన్యపరిచి, రాష్ట్ర సాధనకు సిద్ధాంతకర్తగా ఆయన చేసిన కృషి నేటి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. ఆచార్య జయశంకర్ ఆశయాలకు అనుగుణంగా సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి కేశురాం, వెనుకబడిన సంఘాల నాయకులు మల్లేష్ యాదవ్, కలెక్టరేట్ ఏఓ సునీల్ కుమార్, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, జిల్లా సంక్షేమ అధికారి శాంతిశ్రీ, వివిధ శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

# ప్రభుత్వ భవనం ఉండగా.. ప్రైవేట్ అద్దె ఎందుకు?

## జడ్చర్ల సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాన్ని పాత మున్సిపల్ భవనానికి తరలించాలని కలెక్టర్‌కు వినతి

## జాతీయ రహదారి పక్కనే విశాలమైన పార్కింగ్.. ప్రజలకు సౌకర్యం -- ప్రభుత్వానికి అద్దె భారం తగ్గుతుందన్న జేఏసీ

మహబూబ్ నగర్ .జడ్చర్ల, ఆగస్టు 6. అక్షర కలం

: జడ్చర్ల పట్టణంలోని బాదేపల్లిలో ప్రైవేట్ భవనంలో కొనసాగుతున్న సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాన్ని వెంటనే ప్రభుత్వ భవనానికి తరలించాలని జేఏసీ నాయకులు జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాకు వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వ భవనాలు ఖాళీగా ఉండగా ప్రభుత్వ కార్యాలయాలు ప్రైవేట్ భవనాల్లో కొనసాగడం వల్ల ప్రభుత్వ ఖజానాపై అనవసరంగా అద్దె భారం పడుతోందని వారు పేర్కొన్నారు.

జాతీయ రహదారి--44కు ఆనుకుని ఉన్న పాత మున్సిపల్ కార్యాలయ భవనం ప్రస్తుతం పూర్తిగా ఖాళీగా ఉందని, ఈ భవనం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి అన్ని విధాలా అనుకూలంగా ఉంటుందని వివరించారు. ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారం ప్రభుత్వ కార్యాలయాలు సాధ్యమైనంత వరకు ప్రభుత్వ భవనాల్లోనే కొనసాగాలని స్పష్టమైన మార్గదర్శకాలు ఉన్నప్పటికీ, జడ్చర్ల సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ఇప్పటికీ ప్రైవేట్ భవనంలోనే కొనసాగుతుండటం ఆశ్చర్యకరమని పేర్కొన్నారు.

పాత మున్సిపల్ కార్యాలయ భవనానికి విశాలమైన పార్కింగ్ స్థలం, సులభమైన రవాణా సౌకర్యం, జాతీయ రహదారికి సమీపంలో ఉండటం వంటి అన్ని వసతులు ఉన్నాయని తెలిపారు. ప్రతిరోజూ రిజిస్ట్రేషన్ పనుల కోసం వచ్చే ప్రజలకు ఈ ప్రాంతం మరింత అందుబాటులో ఉంటుందని, వాహనాల పార్కింగ్ సమస్య కూడా తీరుతుందని వివరించారు.

అంతేకాకుండా, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం పాత మున్సిపల్ భవనంలోకి మారితే ఆ



ప్రాంతంలో ప్రజల రాకపోకలు పెరిగి స్థానిక వ్యాపారాలకు ఊతమివ్వడంతో పాటు ఆ ప్రాంత అభివృద్ధికి కూడా దోహదపడుతుందని జేఏసీ నాయకులు అభిప్రాయపడ్డారు. మరోవైపు, ప్రభుత్వానికి ప్రతి నెల చెల్లించాల్సిన అద్దె భారం కూడా తగ్గుతుందని పేర్కొన్నారు.

జేఏసీ నాయకులు వినతిపత్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా సమస్యను సానుకూలంగా స్వీకరించి సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకునే అంశాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955